ప్రజాశక్తి
శనివారం 10 ఆగస్టు 2024
12 పేజీలు
తిరుపతి
చిత్తూరు



ఆదివాసీలను ఆదుకుంటాం : ఎంఎల్ఎ ఆరణి

సదస్సులో ప్రసంగిస్తున్న తిరుపతి జనసేన ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు

2లో

తిరుపతిలో...

చిత్తూరులో..

'కార్పొరేట్'ను బహిష్కరించాలి!

'క్విట్ ఇండియా' స్ఫూర్తితో నిరసనలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్, చిత్తూరు అర్బన్, యంత్రాంగం

'క్విట్ ఇండియా' స్ఫూర్తితో 'క్విట్ కార్పొరేట్' నిరసనలు తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో హోరెత్తాయి.. కార్పొరేట్లను బహిష్కరిస్తేనే కార్మిక కర్షక చట్టాలకు రక్షణని ఉద్ఘాటించారు.

తిరుపతి బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద రైతుసంఘం, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన జరిగింది. రైతుసంఘం జిల్లా కార్యదర్శి పి.హేమలత అధ్యక్షత వహించారు. రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు నష్టం కలిగించేలా మోడీ ప్రభుత్వం మూడు నల్లచట్టాలను తీసుకొచ్చి భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించాలని చూస్తోందన్నారు. 13 నెలల పాటు పట్టుదలగా 500 రైతుసంఘాలు ఐక్యంగా పోరాటం చేసి ఆ చట్టాలను వెనక్కి నెట్టాయన్నారు. చట్టాలు వెనక్కి వెళ్లినా, ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు అన్నీ కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడంతో, పెట్టుబడులు పెరిగి, ప్రకృతి వైపరీత్యాలతో రైతు గిట్టుబాటు ధర లేక అల్లాడుతూనే ఉన్నాడన్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా విద్యుత్ సంస్కరణల చట్టం తెచ్చి మోటార్లకు మీటర్లు పెడతామని ఉచిత విద్యుత్‌కు తూట్లు పొడుస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక రైతులకు మేలుచేసేలా పంచవర్ష ప్రణాళికలు, రైతులకు 40శాతం రుణాలు ఇవ్వాలని అప్పట్లో చట్టాలు చేశారని, నేడు వాటన్నింటికీ తూట్లు పొడుతూ డిపాజిట్లను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారన్నారు. రుణమాఫీ, రుణ విమోచన చట్టం చేయాలని, విద్యుత్ సరవణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతుసంఘాల సమాఖ్య నాయకులు మాంగాటి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పొమ్మనలేక పొగ పెట్టినటుల విద్యుత్ సరవణ చట్టం తెచ్చి రైతులను వ్యవసాయం నుంచి దూరం చేయడానికి కేంద్రం పన్నాగం పన్నిందన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ బ్రిటీష్ వారు తెచ్చిన చట్టాలు కార్మికులకు గుడ్డిలో మెల్లగా ఉపయోగపడుతుంటే వాటిని నాలుగు కోడ్లుగా కుదించి కార్మికులకు ద్రోహం చేసిందన్నారు. రోజుకు ముగ్గురు చొప్పున రైతులు చనిపోతుంటే పట్టీపట్టనట్లు

2లో

విద్యార్థుల మానవహారం



ఆదివాసీలను ఆదుకుంటాం : ఎంఎల్ఎ ఆరణి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఆదివాసీల సమస్యల పరిష్కారానికి ఎన్డీఎ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. విద్యా, ఉపాధి అవకాశాలను ఆదివాసులు అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు శుక్రవారం ఉదయం నగరంలోని గిరిజన భవన్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఆదివాసీలను అన్ని రంగాల్లో అభివద్ధిలోకి తీసుకువచ్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోది, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు కట్టుబడి ఉన్నారని అన్నారు. రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆయన కోరారు. గిరిజన భవన్ నిర్వహణను ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ నుంచి గిరిజన భవన్ ట్రస్ట్ కు అప్పగించాలని గిరిజన నాయకులు కోరారు. అలాగే గిరిజన్ కళ్యాణ మండపాల్లో కిచెన్ హాల్స్, డైనింగ్ హాల్స్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. గిరిజన భవన్ నిర్వహణపై అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కషి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ మౌర్య, డిఆర్ ఓ పెంచల కిషోర్, డిటిడబ్ల్యూఓ సూర్యనారాయణ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి, జనసేన తిరుపతి ఇంచార్జీ కిరణ్ రాయల్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు శివా నాయక్, రిటైర్డ్ ఆర్డీఓ సరస్వతమ్మ, వెంకటరమణ నాయక్, గుండాల నాయక్ పాల్గొన్నారు.

పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో....

పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ, ఏపీ యానాది సంఘం సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతి లీల మహల్ సర్కిల్ దగ్గర గల స్కావెంజర్స్ కాలనీ నందు ర్యాలీ, సమావేశం నిర్వహించామని పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పల్లం అమర్నాథ్ తెలిపారు. ముఖ్యఅతిథిగా జిల్లా సంచార జాతులు సంచార తెగల సంఘం (ఏపీ యానాది సంఘం) అధ్యక్షులు చందమామల కోటయ్య, ఏపీ యానాది సంఘం నాయకులు ఆనందయ్య, రాములమ్మ, ముత్యాలయ్య సంచార తెగలు జాతులు తెగల సంఘం సభ్యులు విజయ్, కోకిల, ధనలక్ష్మి మారమ్మ వెంకటేష్ బంగారయ్య కాలనీ మహిళలు పరివర్తన స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు వెంకట నాగులు మహేష్ లు పాల్గొన్నారు.

శ్రీరామలో ఓరియెంటేషన్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి -కరకంబాడి రోడ్డు మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఓరియెంటేషన్ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి హాజరై మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య విశిష్టతను, ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థి తమ సొంత అభిప్రాయాలను పాటిస్తూ వినుత్నమైన ఆలోచనలతో తనను తాను ప్రశ్నించుకుంటూ ఎలా ఎదగాలో చెప్పారు. శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్, నాక్-ఎ గ్రేడ్ గుర్తింపు వచ్చిందని, వచ్చే ఏడాది నుంచి మరికొన్ని కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడానికి ఆలోచన చేస్తున్నామన్నారు. కళాశాల డైరెక్టర్ మన్నెం అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకున్న ప్రతి విద్యార్థిని, వారి తల్లిదండ్రులను అభినందిస్తున్నామన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె. జయచంద్ర కళాశాలలో విద్యార్థులు పాటించాల్సిన నియమాలను, అకడమిక్ విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వార్త తరువాయి..

'కార్పొరేట్'ను బహిష్కరించాలి!

గూడూరులో..

వ్యవహరిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.జయచంద్ర, టి.సుబ్రమణ్యం, పి.సాయిలక్ష్మి, ఆర్.లక్ష్మి, మునిరాజ, సి.భాస్కర్, సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు మాధవకృష్ణ, వేణు, నరేంద్ర, బుజ్జి, ప్రసాద్, హరి పాల్గొన్నారు.

కెవిబిపురంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జనార్ధన్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. దేశంలో రోజురోజుకూ నిరుద్యోగ సమస్య పెరిగిపోతోందన్నారు. రైతుల పంటకు గిట్టుబాటు ధర లేదన్నారు. స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాగలాపురంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి దినమణి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకంలో 200 పనిదినాలు కల్పించి, రోజుకు 600 రూపాయలు వేతనం చెల్లించాలని డిమాండ్‌చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు ఆర్.మురుగేషన్, అముద, దక్షిణామూర్తి, గౌసియా, సుబ్బమ్మ, ఎల్లమ్మ, రాణెమ్మ పాల్గొన్నారు. బిఎన్ కండ్రిగలో వ్యకాసంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.రమణయ్య ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిరసన తెలిపారు. టి.బాలగురవయ్య, ఏసు, తిరుపాలయ్య, సుబ్బయ్య, జెకె రమణయ్య, కత్తి గురవయ్య, మోహన్, కల్యాణ్ పాల్గొన్నారు.

గూడూరులో కేంద్ర తపాలా కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రైతుసంఘం నాయకులు జోగి శివకుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రుణమాఫీ, పంటల బీమా, రైతుల, వ్యవసాయ కార్మికులకు పెన్షన్, విద్యుత్ ప్రైవేటీకరణ వెనక్కి తీసుకోకపోవడం అన్ని పంటలకు గ్యారెంటీ సేకరణతో సి2ప్లస్ 50 శాతంతో కూడిన ఎం.ఎస్.పి చట్టబద్ధంగా హామీ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కటికాల వెంకటేశ్వర్లు, నాయకులు టి. వెంకటరామిరెడ్డి, బి.వి.రమణయ్య, ఎస్.సురేష్, డేవిడ్, మాదవయ్య, బి.చంద్రయ్య పాల్గొన్నారు.ఏర్పేడులో తపాలా కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. నాయకులు రంగయ్య, వెంకటేశ్వరరావు, ధర్మారెడ్డి, చంద్ర పాల్గొన్నారు. సత్యవేడులో సిఐటియు మండల కార్యదర్శి మిలుగు రమేష్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. మునస్వామి, కిష్టయ్య, సెల్వం, మురళి పాల్గొన్నారు. సత్యవేడులో సిఐటియు మండల కార్యదర్శి మిలుగు రమేష్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.మునుస్వామి, కిష్టయ్య, సెల్వం, మురళి పాల్గొన్నారు.

చిత్తూరు హైరోడ్డులో కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాంచీపురం సురేంద్ర మాట్లాడుతూ గత పదేళ్లలో మోడీపాలన ఎంతో పేలవంగా ఉండబట్టే పార్లమెంట్ సీట్లు తగ్గాయన్నారు. సీట్లు తగ్గినా మోడీకి ఇంకా బుద్ధి రాలేదన్నారు. ఓ వైపు భారతదేశ సంస్కృతి గొప్పతనాన్ని మాట్లాడుతూ, మరోవైపు బహుళజాతి కంపెనీలకు సాగిల పడుతున్నారన్నారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కి లేబర్ కోడ్‌లను తేవడం ద్రోహం చేయడమేనన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.గంగరాజు, నాయకులు ఆరోగ్యదాసు, లోకయ్య, అర్జున్ పాల్గొన్నారు.

కెవిబిపురంలో...

నాగలాపురంలో..

డ్రగ్స్ మాఫియాను అరికట్టండి

ఐద్వా, డివైఎఫ్ఐ మానవహారం

ప్రజాశక్తి -తిరుపతిటౌన్

క్విట్ ఇండియా డే పురస్కరించుకొని 'లిక్కర్ క్విట్ డ్రగ్స్' అనే నినాదంతో భవాని నగర్ సర్కిల్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పి సాయి లక్ష్మి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ జయ చంద్ర మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ విచ్చలవిడిగా దొరుకుతున్నా వాటిని కట్టడి చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. తాజాగా న్యాయ విద్యార్థులు తమ సహచర విద్యార్థిని డ్రగ్స్ మత్తులో ముంచి అత్యాచారం జరిపి ఆపై ఆమెని వేధించి ఆమె నుండి పెద్ద మొత్తంలో డబ్బు గుంజుకున్నారని గుర్తు చేశారు. చంద్రగిరి హైస్కూల్లో డ్రగ్స్ దొరకడం , మత్తులో ఒకరిని ఒకరు పొడుచుకున్న ఘటన ఈ మధ్యకాలంలో కలకలం రేపాయన్నారు. అయినా ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. స్కూల్ స్థాయి నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యార్థులు ఈ డ్రగ్స్ మహమ్మారి బారిన పడి తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో డ్రగ్స్ కు వ్యతిరేకంగా పెద్ద ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం నరేంద్ర ,ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఎం జయంతి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అక్బర్, డివైఎఫ్ఐ నాయకులు సురేష్, చరణ్ పాల్గొన్నారు

బుద్ధదేవ్ భట్టాచార్యకు సిపిఎం నివాళి

ప్రజాశక్తి -రేణిగుంట, పుత్తూరు టౌన్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీనియర్ నాయకులు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ బట్టాచార్య మతికి రేణిగుంట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కె. హరినాథ్ మాట్లాడుతూ నిరాడంబరంగా నిస్వార్ధంగా కార్మిక వర్గ ప్రయోజనం కోసం కష్ట జీవుల శ్రేయస్సు కోసం నిర్విరామంగా కషిచేసిన నాయకులు బుద్ధదేవ బట్టాచార్య బాటలో నడవాలని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు ఓ.వెంకటరమణ మాట్లాడుతూ.. 80ఏళ్ల భట్టాచార్య కోరిక మేరకు వైద్య పరిశోధనల కోసం ఆయన అవయవాలను దానం చేశారన్నారు. చివరివరకూ అత్యంత సాధారణ జీవితాన్ని గడిపారన్నారు. పార్టీ పట్ల ఆయనకు ఉన్న అంకితభావం గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరి, దిలీప్ బాషా , వెంకటరమణ, కుప్పస్వామి నివాళుఉన్నారు.

పుత్తూరు అంబేద్కర్ సర్కిల్‌లో ఆటోస్టాండ్ వద్ద బుద్ధదేవ్ చిత్రపటానికి పూలమాల వేసి సిపిఎం నాయకులు ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. 1972 నుంచి రాజకీయాల్లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ బెంగాల్‌లో కమ్యూనిస్టుల మార్క్‌ను కొనసాగించారని, బుద్ధదేవ్ భట్టాచార్య జ్యోతిబసు తర్వాత అత్యున్నత పదవిలో అధికాలం కొనసాగారన్నారు. సిపిఎం నాయకులు ఏ విజయ్, రమేష్, గోవింద్ స్వామి, సుధాకర్, కష్ణయ్య, నాయకులు పాల్గొన్నారు.



భరత మాత చిత్ర పటాన్ని వితరణ చేస్తున్న రమేష్‌నాథ్

భరతమాత చిత్రపటాల వితరణ

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని పలు ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా రానున్న స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం భరతమాత చిత్రపటాలను ఏపీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శవన్నగారి బాలాజీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షు డు ప్రధాన కార్యదర్శి తూకివాకం నాగరాజు, గట్ల సాంబిరెడ్డి, జిల్లా సహాధ్యక్షులు డాక్టర్ మొర్రి మేకల దేవరాజులు, ఆపస్ సంఘం నాయకులు నిరంజన్, వెంకటేశ్వర్లు, బాలాజీ పాల్గొన్నారు.

విఆర్‌వో గుణశేఖర్ గుండెపోటుతో మృతి

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండలంలోని కలిజవేడు పంచాయతీ వీఆర్‌వోగా విధులు నిర్వహిస్తున్న గుణశేఖర్ వీరకనెల్లూరు దళితవాడలో శుక్రవారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. ఈ మేరకు వీఆర్‌వో గుణశేఖర్ భౌతిక కాయానికి తహశీల్దారు చంద్రశేఖర్ పలువురు రెవెన్యూ అధికారులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వినాయగంను సన్మానిస్తున్న ఇలంగోవన్‌రెడ్డి

వినాయగంకు సన్మానం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన వి వినాయగంను స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ ఛైర్మన్ కనుమూరి మండల క్లస్టర్ డి ఇలంగోవన్ రెడ్డి శుక్రవారం శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజు, వాసు, సర్పంచ్ దిలీప్, మనోహర్, బత్త రెడ్డి, ఢిల్లీ బాబు, త్యాగరాజులు, దొర వేలు, శివ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరుడు గుట్టుచప్పుడు కాకుండా రెండో పెళ్లి

- భార్య ఎంట్రీతో సీన్ రివర్స్ - వెనువెంటనే వరుడు పరారీ- విచారణ చేపట్టిన పోలీసులు

ప్రజాశక్తి -తిరుపతి బ్యూరో: రాకేష్ అనే వ్యక్తి పెళ్లి జరుగుతోంది. ముహూర్తానికి చాలా సమయం ఉంది. ఇంతలో ఓ వివాహిత అక్కడకు పాపతో వచ్చింది. రాకేష్ తనకు విడాకులు ఇవ్వకుండానే రెండో పెళ్లి చేసుకుంటున్నాడని వాపోయింది. ఇది నిజమా? అని ఆరా తీసేందుకు రాకేష్ కోసం వెతికితే అతను జంప్ అయ్యాడు. ఇదంతా తిరుమల వేదికగా జరగడం ఇప్పుడు సంచలనంగా మారింది. తిరుమలలో రాకేష్ అనే వ్యక్తి రెండోపెళ్లి చేసు కునేందుకు సిద్ధమయ్యాడు. సిద్దేశ్వర మఠంలో ఏర్పాట్లు జరుగుతున్న టైంలో మొదటి భార్య సంధ్య అక్కడకు కుమార్తెతో వచ్చారు. ఆమెను చూసిన రాకేష్ అక్కడి నుంచి పరారయ్యాడు. అక్కడ ఉన్న వారితో అసలు విషయం చెప్పారు. తనకు అన్యాయం చేసి రెండో వివాహానికి సిద్ధమయ్యాడని చెప్పు కొచ్చారు. తనకు తెలియకుండా రెండో వివాహం చేసు కుంటున్నాడని తెలిపారు. తనది తెలంగాణ లోని వరంగల్ జిల్లా పెద్ద పెండ్యాలని వివరించారు. రాకేష్ తో తనకు వివాదం ఉన్నమాట నిజమేనని... కోర్టులో వివాదం నడుస్తున్న సంధ్య తెలిపింది. ఇంకా ఆ వివాదంపై ఎలాంటి నిర్ణయం రాకుండానే రెండో వివాహానికి సిద్ధమైనట్లు తెలిపారు. రెండో వివాహం గురించి తెలుసుకున్న తాను ఇక్కడకు వచ్చినట్టు పేర్కొన్నారు. ఆ విషయంపై అడుగుదామని చూస్తే పారిపోయాడని అన్నారు. వివాదంపై తిరుమల అధికారులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి విషయాన్ని తెలుసుకున్నారు. తనకు తన కుమార్తెకు న్యాయం చేయాలని సంధ్య అభ్యర్థించారు. రాకేష్ ఫ్యామిలీని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వెళ్లి విచారణ చేస్తున్నారు.

రూ.36 లక్షల విలువచేసే మద్యం బాటిళ్లు ధ్వంసం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: సార్వత్రిక ఎన్నికలు - 2024 సమయంలో అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన మద్యం బాటిళ్లను, అనుమతి లేకుండా బెల్టు షాపుల ద్వారా అమ్ముతుండగా పట్టుబడిన మద్యం బాటిళ్లను, నాటుసారాను జిల్లా పోలీసు, స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో అధికారులు స్థానిక బాలాజీ కాలనీ పోలీస్ క్వార్టర్స్ ప్రాంగణంలో శుక్రవారం ధ్వంసం చేశారు. దాదాపు 27,568 వివిధ రకాల పరిమాణంలో ఉన్న మద్యం బాటిళ్లను (క్వార్టర్, హాఫ్, ఫుల్) రోడ్ రోలర్ సహాయంతో తొక్కించారు. ఎస్‌పి సుబ్బరాయుడు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి తిరుపతి జిల్లా మీదుగా అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను పలు సందర్భాల్లో పట్టుకున్నామని అనుమతి లేకుండా బెల్టుషాపులు నిర్వహిస్తూ అమ్ముతున్న వారిపై 300 కేసులు రిజిస్టర్ చేసి, సీజ్ చేసిన మద్యం బాటిళ్లను కూడా దాదాపు 27,568 అన్ని క్వాంటిటీల (5,017.12 లీటర్లు) బాటిళ్లను రోడ్డు రోడ్ రోలర్ సాయంతో ధ్వంసం చేశామని, వీటి విలువ రూ.36 లక్షలు ఉంటుందని తెలిపారు.

ఎస్‌వియూ విసి ఆకస్మిక తనిఖీ

తరగతి గదులను తనిఖీ చేస్తున్న విసి అప్పారావు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో నూతన ఇన్‌చార్జి ఉపకులపతి నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎస్వీయూలోని ఎంసీఏ విభాగాన్ని విసి ఆచార్య అప్పారావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న తరగతి గదులను పరిశీలిం చారు. తరగతి గదులలో విద్యార్థులను, పరిశోధ కులను పర్యవేక్షించి, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది రికార్డులను, అటెండెన్స్ రిజిష్టర్లను పరిశీలిం చారు. విద్యార్థులు, సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తరగతు లకు విద్యార్థులు గైర్హాజరు సమస్యను విభాగాధి పతులు సమర్థవంతంగా పరిష్కరించాలని సూచించారు. విద్యార్థులు ఎక్కువ మంది వసతి గృహా ల్లో వుండి తరగతు లకు హాజరు కావడం లేదని తమ దృష్టికి వచ్చిం దని, దీనిపై విభాగంలోని ఆ యా విభాగాలలోని ఆచార్యులు, విభాగాధిపతులు పర్యవేక్షించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. కళాశాలలో లాబ్‌లను, తరగతి గదులను, కంప్యూటర్ సెంటర్ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచేందుకు విభాగాధిపతులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

క్రైం న్యూస్

మహారాజపురంలో తమిళనాడు వాసి మృతి

ప్రజాశక్తి -విజయపురం: మండలంలోని ఆంధ్ర సరిహద్దు ప్రాంతం మహారాజపురం సమీపంలో మూడు రోజుల క్రితం తమిళనాడుకు చెందిన పి భాస్కరన్ మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసు కథనం మేరకు..తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా తామర పాకానికి చెందిన భాస్కరన్ (53) అక్కడ విద్యుత్ శాఖలో పని చేస్తున్నాడు. ఆయన మూడు రోజుల క్రితం తన భార్య ఊరు మహారాజ పురం వచ్చాడు. తాను కనకమ్మసత్రం వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయలు దేరాడు. ఆ తరువాత మూడురోజులైనా ఇంటికి రాకపోవడంతో బంధులు చుట్టు పక్కల వెతుకుతుండగా మహారాజ పురంలో ఉన్న బ్రాందీషాపు వెనుక భాస్కరన్ మృతదేహాన్ని కునుక్కు న్నారు. వెంటనే పోలీసుల సమాచారం అందించడంతో ఎస్ఐ జయప్ప తన సిబ్బందితో అక్కడికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. భార్య ఉష ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరి ఏరియా ఆస్పత్రికి తరలిం చారు.

లారీని అధిగమించబోయి ఢీకొన్న లారీ

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ముందు వెళుతున్న లారీని అధికమించబోయి మరో లారీ ఢీకొన్న సంఘటన శుక్రవారం సాయంత్రం మొగిలి ఘాట్ లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. బెంగుళూరు నుండి చిత్తూరుకు వస్తున్న పార్సెల్ లారీని కోలారు నుండి ఒరిస్సాకు వెళుతున్న లారీ వెనుక నుండి ఢీకొంది. ఈ సంఘటనలో ముందు వెళుతున్న లారీ ముందు చక్రాలు ఊడిపోవ డంతో పక్కనే ఉన్న దిమ్మెను ఢీకొంది. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసు లు తెలిపారు.

టిడిపి నేతకు సంతాపం

ప్రజాశక్తి -వికోట : మండల టిడిపి సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి తన సంతాపాన్ని తెలిపారు. వికోట మండలం ఓగు పంచాయతీ ఆలవారి పల్లికి చెందిన శంకర్ రెడ్డి మండల రైతు విభాగం కార్యదర్శిగా పనిచేస్తు న్నారు. గురువారం రాత్రి గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మృతి చెందా రు. దీంతో విషయం తెలుసు కున్న స్థానిక ఎమ్మెల్యే మండల టిడిపి నాయకులతో కలిసి శంకర్ రెడ్డి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబీకులను ఓదార్చారు.

IN THE COURT OF THE HON'BLE VII ADDITIONAL DISTRICT JUDGE: GUDUR

(In the matter of the Estate of Minor : Karakambadi Muninaga Venkata Siva Sai Rohitha Yadav,(Aadhar No. 3260 0454 0954) daughter of late K. Shanmukhi, Hindu aged about 12 years, (Minor), represented by her gurdian/ mother namely Chimata Padma (Aadhar No. 7412 3294 2457), wife of late Karakambadi Shanmukhi, Hindu aged about 38 years, Permanent resident of Poolathotavari street, Kovur, SPSR Nellore district, Present residing at Balaji Colony, Sullurpet, Tirupati district, i.e. the petitioner herein.)

G.O.P. NO. 31 / 2024

Between :

Chimata Padma, W/o late Karakambadi alias Karkambeti Shanmuki, Hindu aged about 38 years, Permanent resident of Poolathotavari Street, Kovur, SPSR Nellore District.

Present residing at Balaji Colony, Sullupeta, Tirupati district.(Aadhar No.7412 3294 2457)

.....Petitioner

AND

Nil ....Respondent

జనరల్ నోటీసు

పై నెంబరు కేసులోని మైనర్ తండ్రి గారికి తండ్రిగారైన కరకంబాడి అలియాస్ కరకంబేడు కృష్ణమూర్తి స్వయార్జితమైన ఆస్థిని గురించి సదరు కృష్ణమూర్తి ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు చేయకనే తేది: 14-11-2017న మరణించినందున సదరు కృష్ణమూర్తి భార్య మరియు ఏకైక కుమారుడైన కె. రమణమ్మ, కె. షణ్ముఖిలకు సదరు ఆస్తి ఉమ్మడిగా సంక్రమించబడి తదనంతరం మైనర్ తండ్రిగారైన కరకంబాడి అలియాస్ కరకంబేటి షణ్ముఖి కూడ సదరు ఆస్తిలో తన భాగాదామాషాకు రాబడు ఆస్తిని గురించి ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు చేయకనే తేది: 02-04-2023న మరణించినరీత్యా మైనర్ అయిన కరకంబాడి మునినాగ వెంకట శివసాయి రోహితకు (వయస్సు 12 సం॥) మరియు మైనర్ తల్లిగారు ఈకేసులోని పిటిషనర్ అయిన చిమటపద్మకు మరియు మైనర్ తండ్రికి తల్లిగారైన కె. రమణమ్మకు ఉమ్మడిగా సంక్రమించిన సదరు ఆస్తిలో మైనరుకు హక్కుగల అవిభక్తమైన 1/6 వంతువాటా ఈ క్రింది షెడ్యూలుదాఖలా ఆస్తిని ఇతరులకు విక్రయించుటకు పై మైనర్ తల్లిగారైన చిమట పద్మ పై కోర్టులో జి.ఓ.పి.నెం.31/2024 కేసును దాఖలు చేసివున్నందున, సదరు పిటిషన్/కేసు విషయమై ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల తేది.19-08-2024 న ఉదయం 10.30 గం॥లకు పైన తెలిపిన కోర్టులో హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసును పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE

Tirupati district (Earlier SPSR Nellore district) Venkatagiri Sub Registration - Venkatagiri Municipality - Venkatagiri town, Venkatagiri revenue - Survey No. 279 - Sri Potti Sriramulu Street as per municipal records- House site bearing new door No. 16-508 total extent 3282.5 Sq Feet or 364.72 Sq Yards or 45.59 Ankanams - is situated within the following measurements and boundaries.

Measurements : East to West : 32.5 Feet, North to South: 101 Feet, Total extent: 3282.5 Sq Feet or 364.72 Sq Yards or 45.59 Ankanams.

Boundaries : East: Site of Srimanthula Lokesh, South: Earlier waste site of drain. at present site of K. Ramanamma; West : House of Kandalla Seshachryulu, North: Karanakamma Street.

Within the above sated boundaries there is Undivided 1/6 (547.08 Sq. Ft.) Shares of vacant site of above said minor K. Muninaga Venkata Siva Sai Rohitha Yadav, with all easement rights out of above said total vacant site with all casement rights.

Market Value of Petition schedule property Rs. 5,47,080/- (Rupees five lakh forty seven thousand and eighty only)

D. NAGAMOHAN, B.A, B.L.,
ADVOCATE
Kaasipeta Street,
Venkatagiri Town- 524 132
Tirupati District.
Cell : 9492566150

సాయి సద్గురు ఫ్యూయల్ స్టేషన్ ప్రారంభం

ప్రజాశక్తి రామచంద్రాపురం (చంద్రగిరి): మండలంలోని కల్ రోడ్డు పల్లె సమీపంలో పూతలపట్టు నాయుడుపేట జాతీయ రహదారి, హెరిటేజ్ ఫుడ్స్ సమీపాన నూతన సాయి సద్గురు ఫ్యూయల్ స్టేషన్ చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని, సుధా రెడ్డి, వినీల్ లకు ఏవి రమణమూర్తి దంపతులు, ఎంపీటీసీ ఏ శేఖర్ దంపతులు ఘన స్వాగతం పలికారు. ఐతేపల్లి గ్రామానికి చెందిన క్లాస్ 1 కాంట్రాక్టర్, టిడిపి నాయకులు ఏవి రమణ మూర్తి సాయి సద్గురు పెట్రోల్ బంకు ప్రారంభోత్సవం సందర్భంగా వివిధ మండ లాలకు చెందిన అభిమానులు టిడిపి నాయకులు హాజరయ్యారు. పారిశ్రామిక వేత్త ఏవి రమణమూర్తి చంద్రగిరి నియోజక వర్గంలో భాకరాపేట, కల్ రోడ్డు పల్లి దగ్గర రెండు పెట్రోల్ బంకులను ఏర్పాటుచేసి నియోజక వర్గం లోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించినట్లు ఆయన తెలిపారు. పలువురు అభిమానులు పారిశ్రామికవేత్త ఏవి రమణమూర్తి దంపతులకు దుశ్శాలువ, పుష్పగుచ్చాలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు పులివర్తి వినిల్ పెట్రోల్ పంపులను రిబ్బన్ కట్ చేసి వాహనాలకు డీజిల్ పెట్రోల్ ను నింపారు. ఈ కార్యక్రమంలో హెచ్పీసీఎల్ జీఎం ఎన్ భాస్కర్ రెడ్డి, ఏరియా సేల్స్ మేనేజర్ పులి రెడ్డి ప్రసాద్, సుబ్రహ్మణ్యం నాయుడు, బడి సుధా యాదవ్, లోకాద్రి నాయుడు, బాల సుబ్రమణ్యం నాయుడు, ఏ ఈశ్వర్ రెడ్డి, సక్కూరి ధనంజయ రెడ్డి, వైకుంఠం శ్రీధర్ నాయుడు, ఏ మధు నాయుడు, కత్తి సుధాకర్, ఆర్ మునిరత్నం రాయల్, ఎస్ గౌస్ బాషా పాల్గొన్నారు.

వయనాడ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

-సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : వయనాడ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ డిమాం డు చేశారు. కేరళ రాష్ట్రంలోని వరద ముంపు ప్రాంతాల్లో శని, ఆదివారం తాను పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. బైరాగ పట్టెడ గంధమనేని శివయ్య భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాటా డారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథరెడ్డి పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KM VENKATESU, Husband of SOWBHAGYA B.N, Residing at D.No.6-2, Bijiganipalli Village, Sonnarsnapalle Post, Gudupalle Mandal, Kuppam Taluka, Chittoor District, Andra Pradesh, Pin No. 517426. Hereby declare that my son's name eet, has been incorrectly entered in the birth certificate as HITHVIK.VS (Old Name) Registration Number: at 803221/T/B/2021/005162 instead of V. HITHVIK GOWDA (New Name) S/o K.M VENKATESU.

Before the Motor Accident Claims Tribunal - Cum - V Adj: Tirupati
MVOP.No. 256/2017

J.Rajendra Babu @ Rajendra ...Petitioner

V/s

K.Venkatesh & Others ...Respondents

NOTICE TO RESPONDENT NOs.4 AND 5

R4) K.Nagamma W/o Late K.Subramanyam,
R5) K.Selvam S/o Late K.Subramanyam
both are residing at Kuppireddy Kandriga Village, Gundraju Kuppam Post, Nagari Mandal.

Please, Take Notice that the above O.P. filed by the petitioners under section 166(1)(A) of M.V.Act against you and others for compensation for the injuries sustained to the petitioner and the above O.P.is posted to 20.08.2024 for your appearance. Please attend on theat day before the above said court by 10.30 a.m., either you or through an Advocate and file your objections if any. Otherwise the matter will be decided exparte.

Hearing Date: 20.08.2024

O.RAJAMANIKYAM
Advocate for Petitioner, Tirupati

ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది

కోట మండలం వంజివాక గ్రామానికి చెందిన పుచ్చలపల్లి శివసాయి తండ్రి శంకరయ్య ఆగష్టు 6 తేదీన 10 గంటలకు కోట పట్టణంలో జెరాక్స్ తీసుకుని మరలా ఇంటికి వెళ్లి మార్కులిస్ట్ చూసుకోగ బైక్ లో లేదు. తమ మార్కులిస్ట్ మార్గం మధ్యలో పదవ తరగతికి చెందిన ఒరిజినల్ మార్కులిస్ట్ పడిపోయింది. తమ హాల్ టికెట్ నెంబర్ 2217127194 ఒకవేళ ఆ మార్కులిస్ట్ ఎవరికైనా దొరికిన యెడల క్రింద ఉన్న అడ్రెస్స్, ఫోన్ నెంబర్‌కు తెలపగలరు. పుచ్చలపల్లి శివసాయి, వంజివాక గ్రామ పంచాయతీ, కోట మండలం

ఫోన్ నెంబర్ : 6302593327

గౌరవనీయ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి న్యాయస్థానం, తిరుపతి
ఓ.ఎస్.నెం.842/2023

కెనరా బ్యాంక్, తిరుచానూరు శాఖ, సీనియర్ మేనేజరు ప్రాతినిధ్యం ద్వారా ...వాది

V/s

1) ఎన్.హరీష్, 2) పి.నారాయణ ...ప్రతివాదులు

1టవ ప్రతివాదికి సమన్లు

డి1) ఎన్.హరీష్ తండ్రి ఎన్.రాజయ్య, నివాసం డి.నెం.9-425, లింగేశ్వర్ నగర్, అవిలాల, తిరుపతి రూరల్ మండలం, తిరుపతి జిల్లా

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా, వాది అయిన బ్యాంకు తమ రుణం వసూలు నిమిత్తం పై ప్రతివాదులపై దావా దాఖలు చేసియున్నారు. గౌరవనీయ న్యాయస్థానం 1వ ప్రతివాది సమన్ల నిమిత్తమై పత్రికా ముఖముగా ఆదేశించియున్నారు. కావున పై గౌరవ కోర్టులో మీరు స్వయముగా లేదా మీ న్యాయవాది తరపున గాని తేది. 10.09.2024న ఉదయం 10.30 గంటలకు హాజరు కావలసినదిగా కోరడమైనది. అటుల హాజరు కానీ పక్షములో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది. 10.09.2024
(కోర్టు వారి ఆదేశాల మేరకు)

గొట్టి గజేంద్ర, B.A.,B.L,
న్యాయవాది, తిరుపతి. సెల్: 9000778589

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై పోరాటం

ఎస్ఎఫ్ఐ ప్లీనరీలో రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్

ప్రజాశక్తి - క్యాంపస్

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు విద్యార్థిలోకం నడుం బిగించాలని, ఐక్యపోరాటాలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలు న్యూ బాలాజీ కాలనీలో మేక్‌మై బేబీ పాఠశాల ఫంక్షన్ హాలులో శుక్రవారం జరిగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రసన్నకుమార్ మాట్లాడుతూ దేశంలో మోదీ ప్రభుత్వం పాఠ్యపుస్తకాలను ఎంచుకుని భారతదేశ గొప్ప చరిత్రను వక్రీకరించి వినాశనం చేస్తుందని మండిపడ్డారు. జాతీయ విద్యా విధానం వల్ల విద్యా వ్యవస్థ తిరోగమన దిశగా నడుస్తుందన్నారు. అందరికి విద్య జన్మ హక్కుగా ప్రకటించి అందరికీ నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ తిరుపతి నగరంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ఏర్పాటుకు విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అందరికీ విద్య అందే వరకూ మన పోరాటాలు కొనసాగించాలని కోరారు. జిల్లా ప్లినారీ సమావేశంలో కొన్ని తీర్మానాలు ప్రవేశ పెట్టారు. తిరుపతి నగరం లో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలనీ, టీటీడీ విద్యా సంస్థల లో సీట్లు పెంచి చదువుకోడానికి అందరికీ అవకాశాలు కల్పించాలని అన్నారు. యూనివర్సిటీ లలో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలనీ, విద్యార్థినులకు నెలసరి సెలవులు ఇవ్వాలని, అన్ని విద్యా సంస్థలలో అమ్మాయిలకు ఉచితంగా శానిటరీ పాడ్స్ ఇవ్వాలని తీర్మానం చేసి భవిష్యత్‌లో వీటి కోసం పోరాటాలు నిర్వహించాలని అందరూ ఏకీ గ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భగత్ రవి, ఆఫీస్ బేరర్స్ వినోద్, తేజ పాల్గొన్నారు.

ప్లీనరీ సమావేశంలో మాట్లాడుతున్న ప్రసన్నకుమార్

రేణిగుంట తహశీల్దార్‌గా సురేష్ బాబు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -రేణిగుంట



రేణిగుంట తాహశీల్దారుగా వి సురేష్ బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తూ రేణిగుంట బాధ్యతలు చేపట్టారు. రేణిగుంట తహశీల్దార్‌గా రాష్ట్ర ప్రభుత్వం వెంకటేశ్వర్లును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆయన రేణిగుంటలో బాధ్యతలు తీసుకోక పోవడంతో సురేష్ బాబును నియమించింది. సురేష్ బాబు గతంలో తిరుపతి ఆర్డిఓ ఏవోగా పనిచేశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పీలేరు, ములకలచెరువు , తంబళ్లపల్లి లో తహశీల్దార్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వాయనాడ్ భాదితులకు టిటిడి నిధులివ్వాలి

-చింతామోహన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాబోయే 2028-29లో దేశంలో రిజర్వేషన్లు రద్దు చేయడానికి కుట్ర జరుగుతోందని మాజీ ఎంపి చింతామోహన్ ఆరోపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ దేశ సమగ్రతను పెంచడానికి ఆనాడు మహాత్మాగాంధీ రిజర్వేషన్లు అవసరమని గ్రహించి అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ సమగ్రతను దెబ్బతీసే చర్యలకు దిగుతున్నారని, ఇది ఎంత మాత్రం సరికాదని, రిజర్వేషన్ల జోలికి పోవద్దని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని సవరించి ఓబీసిలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీ అన్నారు జడ్జీల కుటుంబాల నుండే జడ్జీలుగా అవుతున్నారని, ఇతర కులాల నుండి ఎందుకు అవడం లేదని ప్రశ్నించారు. వాయనాడ్ భాదితులకు టిటిడి నిధులు 10 కోట్ల రూపాయలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బెంగాల్ మాజీ సీఎం బుద్దదేవ్ భట్టాచార్య మృతికి నివాళి ప్రకటిస్తున్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రవి, యార్లపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి - వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. మొదటిసారి సందర్శనకు వచ్చిన జిల్లా అధికారులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పారిశ్రామికవాడ ప్రగతి, ప్రత్యేకతలను వారికి వివరించారు. ఈ ప్రాంతంలో కొనసాగుతున్న వివిధ అభివద్ధి పనుల పురోగతి, శాంతి భద్రతల అంశాలను అధికారులతో చర్చించారు. పర్యటనలో భాగంగా శ్రీసిటీ పరిసరాలతో పాటు డైకిన్ పరిశ్రమను అధికారులు సందర్శించారు.





ఎస్‌వియూ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన

ప్రజాశక్తి - క్యాంపస్ : దళిత విద్యార్థి సంఘాల నేతల ఆధ్వర్యంలో ఎస్వి యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నేత ప్రేమ్ మాట్లాడుతూ బెజవాడ నడిబొడ్డున అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం పై అల్లరి మూకలు చీకటి దాడికి పాల్పడ్డాయని లైట్లు ఆపేసి బరితెగించి దుశ్చర్యకి పాల్పడ్డారన్నారు. అధికారుల సమక్షంలోనే ఉన్మాదంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయ మహా శిల్పం బోర్డు, మాజీ సీఎం జగనన్న పేరును ధ్వంసం చేశారని ఆరోపించారు. ఆ సమయంలో అక్కడున్న ప్రజలు, మీడియా, అంబేద్కర్ సానుభూతిపరులు, రావడంతో అక్కడి నుంచి పరారయ్యారని, వారందరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబుని విద్యార్థి దళిత నాయకులు కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముని ,నరేష్ ,సాయి, సంపత్, పవన్, కలందర్, అఖిల్ ,లిఖిత్, బబ్లు, చెన్ను ,వరుణ్ ,రాహుల్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

ఘనంగా సహస్ర మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం రవాణా శాఖ కూడలిలో నూతనంగా నిర్మితమైన సహస్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. హాస్పిటల్ ప్రారంభోత్సవానికి తిరుపతి నగరంలోని ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా సహస్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వూకా శబరీష్, గైనకాలజిస్ట్ డాక్టర్ శారద మాట్లాడుతూ వైద్య రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నాణ్యమైన మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు అందివ్వడానికి సహస్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో అన్ని వైద్య పరికరాలు ఉన్నాయన్నారు. జనరల్ మెడిసిన్, గైనకాలజీ, లాప్రోస్కోపీ సర్జరీ, ఆర్థో, గ్యాస్ట్రో ఎంట్రోలాజి, పీడియాట్రీషియన్, ల్యాబ్ అండ్ ఇమేజింగ్, శాస్త్ర చికిత్సలు, ఐసీయూ సేవలు 24/7 అందుబాటులో ఉంటాయని, అత్యవసర వైద్య సేవలకు నిపుణులైన వైద్య బృందాలచే చికిత్స అందిస్తామన్నారు. అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సేవలను స ద్వి ని యో గ ం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ ఆర్ శిరీష, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ, వూకా విజయ్ కుమార్, చిన్నంగారి రమణ, కార్పొరేటర్ నరసిం హాచారి, ఆర్సి మునికృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరిరావు, రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, వైద్యులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

డాక్టర్ శబరీష్, డాక్టర్ శారదలను శాలువతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

టిటిడి ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలి: ఎంపీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: టిటిడి ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలని ఎంపీ గురుమూర్తి కోరారు. సుమారు 50 మంది ఇంజనీరింగ్, ఇతర శాఖల ఉద్యోగులకు స్టేట్ విజిలెన్స్ విభాగం షోకాజ్ నోటీసులు జారీ చేయడం దుర్మార్గమన్నారు. ఇది ఉద్యోగులను బెదిరించడమేనని వెల్లడించారు. ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తాను అండగా ఉంటానని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు, కూటమి నాయకులు వేధింపులు మానుకోకపోతే పార్లమెంటు దృష్టికి తీసుకువెళతానని పేర్కొన్నారు

బాలోత్సవంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు

ఘనంగా బాలోత్సవం

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్ : ఏర్పేడు మండలంలో మండల స్థాయి బాలోత్సవం కార్యక్రమంలో భాగంగా ఏర్పేడు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో ఆట పాటల, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఏర్పేడు పాఠశాలలో పాల్గొన్న పాపానాయుడుపేట విద్యార్థులు పాటల పోటీల్లో జూనియర్ విభాగంలో రవి కుమార్, సీనియర్ విభాగంలో ప్రతిమ మొదట బహుమతి కైవసం చేసుకున్నారు. క్విజ్ పోటీలో సుప్రజ, వైశాలి, భవ్య, విగ్నేష్ తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. బండారుపల్లి విద్యార్థులు పాటల పోటీల్లో 2వ స్థానం దీక్షిత, క్విజ్ పోటీలో రెండవ స్థానం కృష్ణవేణి, హిమబిందు, దీక్షిత, మౌలిక కైవశం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్ కుమార్, రాజేంద్ర, పాఠశాల ఇన్‌ఛార్జ్ వెంకటరమణ, నిర్మల్ కుమార్, సుబ్రహ్మణ్యం, రామచంద్రయ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం: ఏఈ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీ పరిధిలో శనివారం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ పుణ్యకోటి తెలిపారు. బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీలో మరమ్మతు, విద్యుత్ పోల్స్ వద్ద చెట్లు తొలగింపు వంటి పనుల కారణంగా విద్యుత్ సరఫరా వుండదని తెలిపారు.

ప్రకాశం పార్కులో క్రీడా పరికరాలను పరిశీలిస్తున్న కమిషనర్ మౌర్య

పార్కుల నిర్వహణ మెరుగ్గా చేపట్టండి: కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: నగరంలో పార్కుల నిర్వహణ మరింత మెరుగ్గా చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య అధికారులను ఆదేశించారు. రోజువారీ తనిఖీల్లో భాగంగా శుక్రవారం బైపాస్ రోడ్డులోని ప్రకాశం పార్కును వారు పరిశీలిం చారు. పార్కు నిర్వహణ సరిగా లేదని, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని, తాగునీటి సౌకర్యం కల్పించాలని, ఆట వస్తువులు, ఓపెన్ జిమ్ పరికరాలకు మరమ్మ తులు చేయించాలని పలువురు వాకర్స్ కమిషనర్ దృష్టికి తెచ్చారు. అన్నింటినీ పరిశీలిం చి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని కమిషనర్ అన్నారు. అంతక ముందు చేపల మార్కెట్ వెనుక మధురానగర్ మస్టర్ పౌయింట్ వద్ద ముఖ ఆధారిత హాజరును పరిశీలించారు. గైర్హాజరైన వారిపై చర్యలు తీసుకోవాలని హెల్త్ ఆఫీసర్‌ను ఆదేశించారు. చేపల మార్కెట్ వద్ద ట్రాఫిక్ జామ్ అవుతోందని, దుర్వాసన వస్తోందని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ మార్గం పరిశీలించారు. అన్నా క్యాంటీన్లను పరిశీలించి చిన్నచిన్న మార్పులు సూచించారు. తీర్థకట్ట వీధి తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి మరింత మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, కార్పొరేషన్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిఈలు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, మహేష్, శ్రావణి, రాజు, డిసిపి శ్రీనివాసులు రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి పాల్గొన్నారు.



మాన్యువల్ పారిశుధ్య కార్మికుల

జిల్లా సర్వే కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

మాన్యువల్ స్కావెంజేర్ల జిల్లా సర్వే కమిటీ ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాన్యువల్ స్కావెంజేర్ల జిల్లా సర్వే కమిటీ ఏర్పాటుకు మొత్తం నలుగురు సభ్యులు ఉంటారని, వారిలో మాన్యువల్ స్కావెంజేర్స్ లేదా పారిశుధ్య కార్మికుల కొరకు పని చేసే స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇద్దరు, మాన్యువల్ స్కావెంజేర్స్, పారిశుధ్య కార్మికుల సంఘంలో ఇద్దరు ఉంటారు. వారిలో ఒకరు మహిళా సభ్యులుగా ఉంటారని, ఆసక్తి గలవారు తమ పూర్తి వివరాలతో ఈ నెల 13వ తేదీ లోపల జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమ, సాధికారత కార్యాలయం, కొత్త కలెక్టరేట్ ప్రాంగణం చిత్తూరులో దరఖాస్తులు అందించాలన్నారు. పూర్తి వివరాలకు 93477 39382 నెంబరు సంప్రదించాలని తెలిపారు.

ఆర్థిక సాయం చేయండి..

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని కాపుమొండి వెంగనపల్లె గ్రామానికి చెందిన బండి కష్ణారెడ్డి, భారతి దంపతుల కుమారుడు బి.లోకేష్‌రెడ్డి 9వ తరగతి చదువుచున్నాడు. ఇతను ఈనెల 2వ తేదీ ఇంటి దగ్గర స్నేహితులతో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు మిద్దె పై నుంచి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో లోకేష్ రెడ్డిని తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్ (పద్మావతి)కు తీసుకెళ్లి వైద్యం చేయించారు. అయితే తీవ్రంగా గాయాలు కావడంతో లోకేష్ కోమాలోకి వెళ్లినట్లు వైద్యులు తెలిపారు. తన కుమారుని రక్షించుకోవడం కోసం మెరుగైన వైద్యం అవసరమని డాక్టర్లు తెలిపారని వ్యవసాయ కూలీలుగా జీవనం గడుపుతున్న తమకు అంత ఆర్థిక స్తోమత లేదని దాతలు ఎవరైనా సాయం చేసి తమ బిడ్డకు ప్రాణబిక్ష పెట్టాలని వేడుకుంటున్నారు. దాతలు ఫోన్‌పే ద్వారా 95730 61033కు సహాయం చేయాలని అర్థిస్తున్నారు.

కొత్తపల్లి హైస్కూల్ చైర్మన్‌గా ప్రహ్లాదన్

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం

మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ 49. కొత్తపల్లి మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్‌గా ప్రహ్లాదన్ వైస్ చైర్మన్‌గా యమునా ఎన్నుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి తెలిపారు. ఎన్నికైన వారిని పలువురు టిడిపి నాయకులు సన్మానించారు.

పోలీసుస్టేషన్‌లో ఎస్పీ తనిఖీలు

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ మణికంఠ చందోలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఈస్ట్ సర్కిల్ ఎన్ఆర్.పేట పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న వాహనాలను త్వరగా డిస్పోస్ చేయాలని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని, డ్రంకన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, తదితర కేసుల రికార్డ్సను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్‌ను పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్ కేసులను సమీక్షించారు. స్టేషన్‌లోని క్రైమ్ రికార్డ్సను, కేసు డైరీ, రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల్లో వత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి త్వరితగతిన విచారణ పూర్తిచేసి, నిర్దేశిత కాలవ్యవధిలో కోర్ట్‌లో ఛార్జ్ షీట్ ఫైల్ చేసి, సమర్ధవంతమైన ట్రయిల్ ద్వారా నిందితులకు కఠినశిక్ష పడేలా చేయాలని సూచించారు. సివిల్, భూతగాదాలు, పాత గొడవల్లోని, అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు. పోలీసు స్టేషన్ పరిధిలో గల స్కూల్స్, హోటల్స్ లాంటి ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని, ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్ధవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, రాత్రి, పగలు బీట్ల పనితీరును నిరంతర మానిటరింగ్ చేయాలని అప్పుడు నేరాలు తగ్గుతాయని తెలిపారు. ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎన్ఆర్.పేట ఎస్.ఐ సుబ్బమ్మ, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐసిడిఎస్ అధికారి అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఇంటర్వ్యూలను రద్దు చేయాలి : ఆర్డీవో కార్యాలయం వద్ద అంగన్వాడీలు నిరసన

ప్రజాశక్తి- కుప్పంటౌన్: కుప్పం ప్రాజెక్టులో అంగన్వాడీ ఇంటర్వ్యూలు ఐసిడిఎస్ నిబంధనలకు విరుద్ధంగా జరగడం సరైనపద్ధతి కాదని, వెంటనే వాటిని రద్దు చేయాలని శుక్రవారం ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ప్రజలు, అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్‌డిఓకి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, సీనియర్ నాయకురాలు ప్రమీల, ప్రాజెక్టు అధ్యక్షురాలు అనిత, కస్తూరిలు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసిన వారి దరఖాస్తులను ఇంతవరకు జిల్లా అధికారులకు పంపలేదని, ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల నుంచి జిల్లా అధికారులకు అందిన దరఖాస్తుల ద్వారా ఆయా సంబంధిత రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో ఇంటర్వ్యూలు కూడా పూర్తి చేసారని, అయితే కుప్పం ప్రాజెక్ట్ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తు ఆగమేఘాల మీద ఇంటర్వ్యూలు జరపడం ఏమిటని ప్రశ్నించారు. ఆమె చేసిన తప్పుకు యూనియన్ ఫిర్యాదు చేసిన తర్వాత జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని సిడిపిఓకు సోకాజ్ నోటీస్ ఇచ్చినట్టు తెలిపారు. ఆ షోకాజ్ నోటీసుకి సమాధానం చెబుతూ ఆ అధికారి ఎమ్మెల్సీ శ్రీకాంత్ ఇవ్వవద్దని చెప్పడంతో ఇవ్వలేదని కలెక్టర్‌కి సమాధానం చెప్పినట్టు తెలిపారు. సోకాజ్ అందిన తరువాత అయినా ఆ అధికారి తనకు అందిన దరఖాస్తులను జిల్లా అధికారులకు పంపాలని, అయితే వాటిని పంపకుండా, జిల్లా కన్వీనర్‌కు సమాచారం ఇవ్వకుండా, స్థానిక సిడిపివో ఇంటర్వ్యూలు జరపడం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీని వెనుక ఎవరి హస్తం ఉందో అన్న విషయాన్ని సంబంధిత అధికారులు తేల్చాలని డిమాండ్ చేశారు. అర్హులైన మినీ వర్కర్‌కు ప్రమోషన్ ఇవ్వకుండా బయటవ్యక్తి ద్వారా రెండు సంవత్సరాలుగా అంగన్వాడీ పని చేయించుకుంటున్న వారికి ఉద్యోగం ఇవ్వాలని అక్రమ పద్ధతిలో ఇంటర్వ్యూలు జరుపుతున్నారని విమర్శించారు. తప్పు చేసిన అధికారి ఇంటర్వ్యూలు జరపకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే గుడుపల్లి మండలంలో ఓ గ్రామంలో వున్న జనాభా మొత్తం బిసి ఏ వారు వుండగా వేరే వారికి రిజర్వేషన్ చేయడం దారుణం అని ప్రజలు ఫిర్యాదు చేశారు. ఈవిధంగా అక్రమాల మీద అక్రమాలు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకుని, అర్హులైన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమానికి పిలుపు ఇస్తామని హెచ్చరించారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి- కుప్పం రూరల్: కుప్పం రెస్కో పరిధిలో శనివారం నాడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరుతూ రెస్కో ఎండి సోమశేఖర్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. కుప్పం మండల పరిధిలోని గల 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 7 నుండి 10 గంటలకు వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించాలని కోరారు.

తహశీల్దార్‌గా బెన్నురాజ్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- సోమల: సోమల మండల తహశీల్దార్ బెన్నురాజ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కడప జిల్లాలో పనిచేస్తూ బదిలీపై సోమలకు వచ్చినట్టు తెలిపారు. నూతన తహశీల్దార్‌ను డిటి రామమూర్తి, ఆర్ఐ కుత్బుల్లా, కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు ఘనంగా స్వాగతం పలికి శాలువతో సత్కరించారు.

నూతన తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన బెన్నురాజ్

అంబేద్కర్ స్మృతివనాన్ని ధ్వంసం చేయడం అమానుషం

నిరసన తెలిపిన వైసిపి నేతలు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ శతి వనాన్ని ధ్వంసం చేయడం అమానుషమని మాజీ ఎమ్మెల్యేలు సునీల్ కుమార్, లలిత కుమారి అన్నారు. మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో విజయవాడ నడిబొడ్డులో రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని ప్రస్తుత ప్రభుత్వంలో దాని జీర్ణించుకోలేక దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, మాజీ వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగులేశ్వర, ఎంపీటీసీ హరి, గోవిందస్వామి, అన్నామల్‌రెడ్డి, సుబ్రమణ్యం, గోవిందు, జగదీష్ పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం: విజయవాడలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న శిలాఫలకాన్ని ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైసిపి నాయకులు శుక్రవారం పాలాభిషేకం చేసి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. జెడ్పీటీసీ రమణ ప్రసాద్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మణి, దిలీప్‌రెడ్డి, నాయకులు జనార్ధన్, చిట్టి మహేష్, జయ, బాబు, ఏకాంబరం, ప్రమీల రామచంద్ర యాదవ్, రామకష్ణ ముత్తుగన్ పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: విజయవాడలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న శిలాఫలకాన్ని ధ్వంసం చేయడంపై మండలం కేంద్రంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వైసిపి నాయకులు కార్యకర్తలు శుక్రవారం పాలాభిషేకం చేసి, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. వైస్ ఎంపీపీ హరిబాబు, స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం, సర్పంచులు ఆబు, గోవిందన్, వైసీపీ నేతలు వెంకటేష్ రెడ్డి, వేల్కూరు కుట్టి, పుష్పరాజ్, యేసు, అలీ షేర్‌ఖాన్, జగదీష్ బాబు, విష్ణు, వరప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి
నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

ప్రా॥ షేక్ జుబేర్
(ఎస్.ఎస్.పి) ట్రావెల్స్
శ్రీకాళహస్తి.
సెల్ : 7997932904
8142367316

SSP. TRAVELS

ఏపీఐఐసీ భూములను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి- విజయపురం: మండలంలోని కోసలనగరం గ్రామంలో ఏపీఐఐసీ భూములను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఏపీఐఐసీ లిమిటెడ్ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.యువరాజ్ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా యువరాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థకు ఇదివరకే కేటాయించిన భూములను సర్వే చేయాలని పేర్కొన్నారు. రైతులకు అందించవల్సిన పరిహారాన్ని త్వరలో ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న భూములను పూర్తిగా సర్వే చేయాలని ఆదేశించారు. అలాగే మరో 470ఎకరాలకు సంబంధించిన భూమిని సర్వేచేసి అవసరమైన భూసేకరణ ప్రక్రియను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. పరిశ్రమలను ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా వాటర్ సప్లై, పవర్ సప్లై అందించే విషయాలపై సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ పర్యటనలో నగరి ఆర్డీఓ వెంకట్ రెడ్డి, ఏపీఐఐసీ జెడ్ఎమ్ చంద్రశేఖర్, తహశీల్దార్ కిరణ్, అధికారులు పాల్గొన్నారు.

గిరిజన పిల్లలను చదివించాలి: డిఆర్ఓ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం 1994 సంవత్సరంలో ఐక్యరాజ్య సమితి ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచవ్యాప్తంగా ఆదివాసుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి బి.పుల్లయ్య పేర్కొన్నారు. శుక్రవారం చిత్తూరు నగరపాలక సంస్థ మేయర్ ఆముదం, డ్వామా పిడి ఎన్.రాజశేఖర్,
జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎస్.మూర్తితో కలసి స్థానిక డిఆర్డీఏ సమావేశం హాల్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ గిరిజనుల పిల్లలు చదువుకోవడం వల్ల వారి జీవన విధానంలో మార్పు వారి స్థితిగతులు బాగుంటాయని తెలిపారు. కనుక గిరిజన కుటుంబంలోని పిల్లలందరినీ బడికి పంపించి చదివించాలన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుకొని గిరిజనులు అభివద్ధి చెందలన్నారు. ప్రభుత్వం గిరిజనులకు విద్యవైద్యం అందింస్తుందని దాని ఉపయోగించుకోవాలని అన్నారు. డ్వామా పిడి మాట్లాడుతూ గిరిజనులకు ఏమైనా సమస్యలు ఉంటే ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలో అర్జీలు అందజేయవచ్చునని, మూడు నెలలకు ఒక్కసారి జిల్లా స్థాయిలో జరిగే డివిఎంసి సమావేశంలోనూ సమస్యలు పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు, జిల్లా కేంద్రంలో గిరిజన భవనం నిర్మించాలని తదితరులు అంశాలపై మాట్లాడారు. అనంతరం జిల్లాలోని గిరిజన వయోవద్ధులు ఇద్దరిని దశ్యాలతో సన్మానించారు. గిరిజన జయభేరి మాసపత్రిక 8వ సంచికను డిఆర్ఓ ఆవిష్కరించారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలన చేసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురుకుల పాఠశాల బాలికలు ప్రదర్శించిన సాంస్కతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గహ నిర్మాణ సంస్థ పిడి పద్మనాభం, సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, సమాచారశాఖ విశ్రాంతి ఉద్యోగి ఇ.రఘురామ్, చిరంజీవి, కష్ణ నాయక్, మాలే గిరిధర్, మునీంద్ర నాయక్, కష్ణ నాయక్, జీవీ.రమణ, ఆదినారాయణ, సుగుణమ్మ, డివిఎంసి సభ్యులు దేవరాజులు, రాజ్‌కుమార్, బాబు, మునస్వామి, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'గిరిజన కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలి'

చిత్తూరు అర్బన్: ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం మంచి విషయమైనప్పటికీ ఆదివాసీలు, గిరిజనులు ఆదుకునేలా గిరిజన కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని గిరిజన సంఘాల నాయకులు ఆదివాసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి, గిరిజన సంక్షేమ సంఘం ట్రస్ట్ వ్యవస్థాపకులు గిరిధర్ నాయక్, డివిఎంసి సభ్యులు దేవరాజులు ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వంలో గిరిజన కార్పొరేషన్ నిధులు లేకపోవడంతో గిరిజన సంక్షేమం కోసం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించలేకపోయిందని, నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వం గిరిజనుల అభివద్ధి కోసం నిధులు కేటాయించాదుకోవాలన్నారు. చిత్తూరు జిల్లా కేంద్రంలో గిరిజనుల కోసం కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. అన్ని విధాలుగా వెనుకబడిన గిరిజన తెగల ప్రజలను విద్య, వైద్యం ఆర్థికంగా ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘాలు అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నట్లు గుర్తు చేశారు.

కుప్పం టౌన్: కుప్పం నియోజకవర్గం ఆల్ ఇండియా జంజారా సేవా సంఘ్, యానది, ఎరుకుల సేవాసంఘంఅధ్వర్యంలో ప్రపంచ అదివాసుల దినోత్సవాన్ని కుప్పం పట్టణంలోని ఎన్జీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి పిఎస్. మునిరత్నం ముఖ్యఅతిదిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ గిరిజనుల జీవన విధానాన్ని, వారి వస్త్రధారణ వంటి అంశాలను వివరించారు. ఆల్ ఇండియా సేవా సంఘ అధ్యక్షుడు రవినాయక్, శివాజీ నాయక్, కామరాజు నాయక్, చంద్రబాబు నాయక్, గౌడ నాయక్, కుమర్ నాయక్, పాల్గొన్నారు.

వైద్యుల సలహాలు పాటించాలి

వైద్యాధికారులు ప్రదీప్ కుమార్ రెడ్డి, సోనియా

ప్రజాశక్తి- సోమల: గర్భవతులు ప్రతినెలా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్యపరీక్షలు చేయించుకొని వైద్యుల సలహాలు పాటిస్తూ పౌష్టికాహారాన్ని తీసుకుంటూ సుఖవంతమైన ప్రసవాన్ని పొందాలని వైద్యాధికారులు ప్రదీప్ కుమార్‌రెడ్డి, సోనియా అన్నారు. ప్రధానమంత్రి సురక్ష యోజన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన సోమల, పెద్ద ఉప్పరపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో గర్భవతులకు వైద్యపరీక్షలను నిర్వహించారు. సోమలలో 55 మందికి, పెద్ద ఉప్పరపల్లి లో 34 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి నాయకుని మృతికి సంతాపం

ప్రజాశక్తి- పూతలపట్టు: పూతలపట్టు మండలం పేటాగ్రహారం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు దాసరి దామోదర్ నాయుడు శుక్రవారం ఆకస్మికంగా మతిచెందారు. ఆయన భౌతికకాయాని ఎమ్మెల్యే కలికిరి మురళిమోహన్ సందర్శించి పూలమాలలో వేసి నివాళులర్పించారు. మతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండల కన్వీనర్ దొరబాబు, ఇతర నాయకులు ఉన్నారు.

70 శాతం రాయితీతో

బిందు సేద్యం పరికరాలు

ప్రజాశక్తి- గంగవరం: రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్సిడీపై డ్రిప్ స్ప్రింక్లర్ పరికరాలను సరఫరా చేస్తుందని వ్యవసాయ అధికారిని సరిత తెలిపారు. మండలంలోని ఏలరు తాళ్లపల్లి పంచాయతీలలో శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సాగునీటి పథకం ద్వారా ఉద్యాన శాఖా ద్వారా రాయితీపై డ్రిప్, స్ప్రింకర్లు పరికరాలు కావలిసిన రైతులు ఆయా గ్రామ సచివాలయ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో బయోమెట్రిక్ పద్ధతి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతులకు బిందు సేద్యం, తుంపర్ల సేద్యం మాత్రమే ప్రస్తుతం ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలన్నారు. రైతులకు 5 ఎకరాలు లోపు వున్న చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం తోను, 5 నుండీ 10 ఎకరాలు లోపు 70 శాతం సబ్సిడీతో ప్రభుత్వం నుండీ పరికరాలను పొందవచ్చునని తెలిపారు. కేవలం స్ప్రింకర్లు మాత్రమే కావలసిన వారు చిన్న, సన్న కారు రైతులకు 55 శాతం,5 నుండీ 10 ఎకరాల రైతులకు 45శాతం సబ్సిడీతో పొందవచ్చునని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి రైతులు తమ ఆధార్ కార్డు, 1బి రికార్డుతో రైతు భరోసా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శివకుమార్, పుంగనూరు డివిజన్, ఆర్‌బికే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విజయం ఇంజనీరింగ్ కళాశాలలో ఓరియంటేషన్ కార్యక్రమం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : విజయం విద్యా సంస్థల ఆధ్వర్యంలో కొత్తగా స్థాపించిన 'విజయం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో' ఒరియంటేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం ఆడంబరంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ భూపతి నాయుడు హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా రంగంలో నూతన ఒరవడిని సృష్టించుటలో విజయం విద్యాసంస్థ ఎప్పుడు ముందంజలో ఉంటుందని అన్నారు. కోర్సులు కొత్తవి అయినప్పటికీ దానిని నడిపిస్తూన్నా సంస్థ చాలా అనుభవం కలిగినదని అన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న వనరులు, మౌలిక వసతులను ఉపయోగించి అత్యుత్తమత కోసం ప్రయత్నించాలని ప్రోత్సహించారు. భూపతి నాయుడు మాట్లాడుతూ డాక్టర్ తేజోమూర్తి ఆధ్వర్యంలో నడుస్తున్న ఇతర విద్యాసంస్థలన్నింటి కన్నా విజయం ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ మరింత ఆధునికరణలతో ప్రారంభిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తేజోమూర్తి, డాక్టర్ శైలజకు శుభాకాంకాలు తెలిపారు.విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి, అకాడమిక్ డైరెక్టర్ శైలజ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు మరియు తల్లితండ్రుల సహకారంతో అన్ని విభాగాలును విజయవంతంగా నడిపిస్తున్నామని అదేవిధంగా ఇంజనీరింగ్ కాలేజీ ను కూడా నిర్వహిస్తామని, ఇంజనీరింగ్ విద్యార్థులకు అవసరమైన అన్ని నైపుణ్యాల లో మొదటి సంవత్సరం నుండే శిక్షణ ఇస్తామని తెలిపారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే
ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి
44వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు మరియు సిబ్బందికి
ఇవే మా శుభాకాంక్షలు
సి.పెంచలయ్య సర్పంచ్,
సిందేపల్లి గ్రామ పంచాయతీ
ఏర్పేడు మండలం

కాణిపాకంలో నిత్య భజనలకు వేదిక ఏర్పాటు చేయండి

జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మురళి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయం ప్రాంగణంలో జానపద వృత్తి కళాకారులకు భజన ప్రదర్శనలు నిర్వహించేందుకు శాశ్వత వేదిక ఏర్పాటు చేయాలని జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బంగారు మురళి పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం చిత్తూరులోని ఎమ్మెల్యే నివాసంలో జానపద కళాకారుల సంఘం నాయకులు పూతలపట్టి ఎమ్మెల్యే మురళిని కలిసి జానపద కళాకారుల సమస్యలపై వినతిపత్రం అందించారు. జానపద కళాకారుల సమస్యలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షులు రామచంద్రన్, కోశాధికారి రాజేంద్ర నాయుడు పాల్గొన్నారు.

చదువుతోపాటు సామాజికి బాధ్యత అవసరం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: అపోలో విశ్వవిద్యాలయంలో 18 క్లబ్బుల వివిధ కార్యక్రమాల రివ్యూ మీటింగ్‌లో విద్యార్థులు ఆరునెలల వ్యవధిలో క్లబ్ కార్యక్రమాలను ప్రొఫెసర్ హచ్ వినోద్‌బట్ అపోలో యూనివర్సిటీ ఉపకులపతి అభినందించారు. విద్యార్థులకు చదువులతో పాటు వ్యాయామం, యోగ, ఫోటోగ్రఫీ, ఈవెంట్ మేనేజ్మెంట్, సామాజిక బాధ్యత, ఇతర కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నారని ప్రస్తావించారు. ఈకార్యక్రమంలో క్విజ్ క్లబ్ ద్వారా పోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ పోతరాజు, ప్రొఫెసర్ సేతురామన్, ప్రొఫెసర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ షానీ, అధ్యాపకులు వివిధ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

13న విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి- సోమల

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఈనెల 13వ తేదీ ఢిల్లీ నుండి గ్రేటర్ హైదరాబాద్‌కు రానున్న సందర్భంగా జిల్లాలోని ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు మాదిగలు మందకష్ణ మాదిగకు ఘనస్వాగతం పలికి విజయోత్సవ సభను విజయవంతం చేయడానికి భారీగా గ్రేటర్ హైదరాబాద్‌కు తరలి రావాలని సోమలకు చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి మురళి పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో విజయం సాధించి కోర్టు తీర్పు తర్వాత ఢిల్లీ నుండి హైదరాబాద్ వస్తున్న ఆయనకు ఘన స్వాగతం పలికి మాదిగల చిరకాల వర్గీకరణ సాధించి వస్తున్న ఆయనకు మాదిగలంతా ఘన స్వాగతం పలకాలని కోరారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి- విజయపురం

స్థానిక మండలంలోని మంగళం, శ్రీహరిపురం, కలికాపురం పన్నూరు సబ్‌స్టేషన్, కెవి.పురం గ్రామాల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. మురికి కాలువల పూడికతీత, వర్షపు నీడని తొలగించి నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం, మంచినీటి కొళాయి చుట్టూ ఉన్న మురుగును తొలగించడంతోపాటు ఓవర్ ట్యాంకు సమీపంలో జెసిబి ద్వారా పిచ్చి మొక్కలను తొలగించారు.

ఖాళీ స్థలాలు.. రోగాలకు ఆవాసాలు

కొని వదిలేశారు.. పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి- పూతలపట్టు:

భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రజలు స్థలాలను కొనుగోలు చేసుకున్నారు. కనీసం ఏడాదికి ఒకసారి కూడా వచ్చి చూసుకొని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో ఆయా ఖాళీ స్థలాల్లో చెట్లు పిచ్చి మొక్కలు పెరిగి చుట్టుపక్కల వారికి తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది. చెత్త కూడా అదే ప్రాంతంలో వేయడంతో దుర్వాసనతో నివాసితుల వ్యాధులు బారినపడుతున్నారు. చెట్లు, గుబురుగా పెరగడంతో విషపురుగులు, పాములు సంచరిస్తున్నాయి. వర్షాకాలం కావడంతో ఖాళీ స్థలాల్లో నీరు నిలిచి దోమలు తీవ్రత అధికమై కంటికి మీద కునుక లేకుండా చేస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

స్థల యాజమాన్యులకే లబ్ధి..

పరిసరాలు పరిశుభ్రత లేకపోవడంతో జనం విషజ్వరాల భారిన పడుతున్నారు. వచ్చే సంపాదన అంతంత మాత్రంగా ఉంటే దానికి తోడుగా వ్యాధులు బారినపడి వైద్యఖర్చులకే వెచ్చించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల మధ్యలో ముళ్ళ చెట్లు పెరిగి ఉన్నప్పటికీ పారిశుధ్య విభాగం అధికారులు పట్టించుకోకపోవడంతో స్థలాల యజమానులు కూడా వినుకొండ పోతున్నారు. ధరలు బాగా పెరిగి స్థలయజమానులు లబ్ధి పొందుతున్నారు. పంచాయతీ అధికారులు ప్రజారోగ్యాన్ని పరిరక్షణలోకి తీసుకోవడం లేదు. కనీసం ఖాళీ స్థలాలకు పన్నులు కూడా చెల్లించని పరిస్థితి ఉంది. అధికారులు నిత్యం ఆయా ప్రదేశాల్లో తిరుగుతున్న కనీసం పట్టించుకోకపోవడం బాధాకరమని

నివాసితులు ఆవేదన వ్యక్తం. చేస్తున్నారు. పారిశుద్ధ్య విభాగం అధికారులు స్థల యజమానుల చిరునామాలు తెలుసుకొని వారికి నోటీసులు ఇవ్వాల్సి ఉండగా వారు కూడా వాటి విషయమై నిమ్మకు నిరుత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు.

ఈ ప్రాంతాల్లో దృష్టి పెట్టాలి..

పల్లివీధి, రాంనగర్‌కాలనీ, పక్కాలగుట్ట, తదితర ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాల్సి ఉంది. ఈ ప్రాంతాలలో ఖాళీ స్థలాల్లో గుబురుగా చెట్లు పెరగడం వల్ల చుట్టుపక్కల నివాసతులకు అసౌకర్యంగా ఉంటుంది. కొన్నిచోట్ల ఖాళీ స్థలాల్లో మద్యం సేవించడం, గంజాయి బ్యాచ్ ఆవాసాలుగా మారాయి. నగరపాలక సంస్థ విభాగం అధికారులు ఖాళీస్థలాల యజమానులను గుర్తించి ఆయా స్థలాల ను శుభ్రం చేయించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విషపురుగులతో ఇబ్బంది

ఖాళీ స్థలాల్లో గుబురుగా పిచ్చి మొక్కలు పెరగడం వల్ల రాత్రి సమయంలో తేళ్లు పాములు వంటి విషపురుగులు రోడ్డు మీదకు వస్తున్నాయి. పిల్లలు పాఠశాల ట్యూషన్‌ల నుంచి వచ్చేటప్పుడు భయపడుతున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి. **- పవన్, స్థానికుడు**

బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి ఘన నివాళి

ఆయన ఆశయాలను కోసం పనిచేద్దాం..
సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి సిపిఎం చిత్తూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి అభ్యుదయ రాజకీయాల వైపు మొగ్గచూపారని, అతి పిన్న వయసులోనే సిపిఎం ఎంఎల్‌ఏగా పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులుగా, 2000 నుండి 2011 వరకు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేసిన బుద్ధదేవ్ మతిపట్ల ప్రగాడ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన మరణంతో బెంగాల్ వామపక్ష ఉద్యమంలో ఒక అధ్యాయం ముగిసిందని, ఆయనకు సిపిఎం శ్రేణులు నివాళులు అర్పించాలని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి సభ్యుడు కృషి చేయాలని ప్రస్తుతమున్న మతోన్మాదశక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవడానికి ఇలాంటి వారిని ఆదర్శవంతంగా తీసుకొని పనిచేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా నాయకులు కే.సురేంద్ర, బాలసుబ్రమణ్యం, అయ్యప్ప, దాస్ పాల్గొన్నారు.

వి కోట సిఐగా సోమశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి- వి కోట:

వీకోట అర్బన్ పోలీస్ స్టేషన్ నూతన సిఐగా సోమశేఖర్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా కర్నూల్ నుండి వీకోటకు వారు బదిలీ అయ్యారు. వీకోటలో విధులు నిర్వహిస్తున్న లింగప్ప చిత్తూరు విఆర్‌కు బదిలీ అయ్యారు.

అక్రమ ఇంటర్వ్యూలను రద్దు చేయాలి

కలెక్టర్‌కి సిఐటియు లేఖ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కుప్పం ప్రాజెక్టులో అంగన్వాడీ ఇంటర్వ్యూలు ఐసిడిఎస్ నిబంధనలకు విరుద్ధంగా జరగడం సరైనది కాదని, వెంటనే వాటిని రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు శుక్రవారం కలెక్టర్‌కి లేఖ రాశారు. అంగన్వాడీ పోస్టులకు అప్లై చేసిన వారు అప్లికేషన్లు ఇంతవరకు జిల్లాకు పంపలేదని, ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల నుంచి జిల్లాకు అందిన అప్లికేషన్ ద్వారా ఆయా సంబంధిత రెవెన్యూ డివిజన్ ఆఫీసుల్లో ఇంటర్వ్యూలు కూడా పూర్తి చేశారని తెలిపారు. అయితే కుప్పం ప్రాజెక్ట్ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తుండడంతో సిఐటియుగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని సిడిపిఓకు షోకాజ్ నోటీస్ ఇచ్చారని ఆ షోకాజ్ నోటీసుకి సమాధానం చెబుతూ ఆ అధికారి ఎమ్మెల్సీ ఇవ్వొవద్దని చెప్పడంతో ఇవ్వలేదని కలెక్టర్‌కి సమాధానం చెప్పారని, తర్వాతైన అప్లై చేసిన వారి ఫారాలు జిల్లాకు పంపాల్సి ఉండగా ఆగమేగాలతో కలెక్టర్‌కి, జిల్లా కన్వీనర్‌కు సమాచారం ఇవ్వకుండా ఇంటర్వ్యూలు జరపడం నిబంధనలకు విరుద్ధమన్నారు. అర్హులైన మినీ వర్కర్ ప్రమోషన్ ఇవ్వకుండా బయట వ్యక్తి ద్వారా పని చేయించుకుంటున్న వారికి పోస్టింగ్ ఇవ్వాలని అక్రమపద్ధతిలో ఇంటర్వ్యూలు జరుపుతున్నారని తప్పు చేసిన అధికారి ఇంటర్వ్యూలు జరపకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని కుప్పంలో జరుగుతున్న అక్రమాలను దష్టిలో పెట్టుకొని ఇంటర్వ్యూలు వెంటనే రద్దు చేయాలని కోరారు.

రికవరీ లక్ష్యాలను సాధించండి: జెసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: డిసిసిబి బ్రాంచ్ మేనేజర్లకు నిర్దేశించిన డిపాజిట్ల, రుణాల పంపిణీ, రికవరీ లక్ష్యాలను సాధించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం జెసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిసిసిబి బ్రాంచ్ మేనేజర్లతో డిపాజిట్లు రుణాల పంపిణీ, రికవరీ లక్ష్యాల సాధనపై సమీక్షించారు. జెసి మాట్లాడుతూ డిసిసిబికి సంబంధించి 2024-25 సంవత్సరంకుగాను బ్యాంకు డిపాజిట్ల లక్ష్యం రూ.1,114 కోట్లుగా నిర్దేశించగా జులై 31 నాటికి బ్యాంకు మొత్తం డిపాజిట్లు రూ.908.46కోట్లుగా కలదని, బ్యాంకు రుణాల పంపిణీ లక్ష్యం రూ.2,500 కోట్లుగా నిర్దేశించగా జూలై 31నాటికి బ్యాంకు మొత్తం రుణాల పంపిణీ నిల్వ రూ.1,996.05 కోట్లుగా ఉందన్నారు. 2024 జూన్ 30 నాటికి బ్యాంకు నందు నిరర్థక ఆస్తులు 2.83 శాతంగా ఉన్నదని బ్యాంకులో నిల్వ ఉన్న నిర్థక ఆస్తులు వాటి రికవరీ కొరకు తగుచర్యలు చేపట్టాలని ఆదేశించారు. రుణాల రికవరీ కొరకు తగు ప్రణాళికలను తయారుచేసి తదనుగుణంగా అమలు చేయాలన్నారు. బ్రాంచి మేనజర్లు కలసి బ్యాంకు అభివద్ధి కొరకు తమవంతు బాధ్యతను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఇ.మనోహర్ గౌడ్ బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణాధికారి, సి.శంకర బాబు జిఎం, జేఎం.లిల్లీ కేథరిన్ జిఎం పాల్గొన్నారు.

రోడ్డు పక్కన కాలం చెల్లిన మందులు

ప్రజాశక్తి- విజయపురం: మండలం కలియంబాకం ప్రధాన రహదారిలోని ఖాళీ స్థలంలో భారీ మొత్తంలో కాలం చెల్లిన మందులు పడేయడం కలకలం రేపేంది. గుట్టలుగా పారబోసిన మందులను అక్కడే దగ్ధం చేస్తున్నారు. అందులో కొన్ని కాలపరిమితి ముగిసినవి కాగా మరికొన్నిటికీ సంవత్సరం గడువు ఉంది. కాలపరిమితి ముగిసిన మందులు, ఔషధాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించాలి లేదా సంబంధిత కంపెనీలకు తిరిగి పంపాల్సి ఉంటుంది. అలా చేయకుండా జనావాసాలు మధ్య పడేయడం వల్ల పర్యావరణ సమస్యలు తలెత్తుతాయని కొందరు వైద్యనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తారు. మరోసారి కాలం చెల్లిన ఔషధాలను ఖాళీ స్థలంలో పడకుండా మండల, జిల్లాస్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజల ఆరోగ్యంతో చలగాటం

విజయపురం మండలంలో 25 పంచాయతీ, 115 గ్రామాలు, సుమారు 20వేల మంది జనాభా కలిగి ఉన్నారు. విజయపురం మండల కేంద్రంలో ఓ ప్రభుత్వ ఆసుపత్రి ఉంది. అయితే పన్నూరు సబ్‌స్టేషన్‌లో సుమారు 10 ప్రైవేట్ క్లీనిక్‌లు ఉంది. ఇందులో అందరు ఆర్‌ఎంపీ సర్టిఫికేట్‌లో ఆసుపత్రి నడుపుతున్నారు. మరి కొందరైతే మందులు షాపు నడుపుతున్నారు. అయితే కొన్ని మందులు అనుభవం కలిగిన డాక్టర్లు మాత్రమే ఇవ్వాలి. కానీ ఈ ప్రాంతాల్లో అనారోగ్యంతో వచ్చే రోగులకు ఎక్కువ మోతాదు కలిగిన సూదులు, మందులు ఇవ్వడంతో ఉన్న జబ్బు పోయి కొత్త జబ్బులు వస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధిక మోతాదులో సూదులు, మందులు ఇవ్వడం ద్వారా వెంటనే తగ్గినా వాటి ప్రభావం లేటుగా చూపుతుందని నిపుణులు అంటున్నారు. మరి ఇక్కడ ఉన్న ఆర్‌ఎంపీ డాక్టర్లు ఇష్టారాజ్యంగా సూదులు, మందులు ఇస్తుంటే జిల్లా ఉన్నతస్థాయి అధికారులు ఏమి చేస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు వీటి నిర్వహంపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

మామిడికి మద్దతు ధర ఇవ్వాలి

కేంద్ర మంత్రికి చిత్తూరు ఎంపీ విజ్ఞప్తి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఢిల్లీలోని పార్లమెంట్‌లో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర బీజేపి అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి నేతత్వంలో చిత్తూరు ఎంపి దగుమళ్ల ప్రసాద్ రావు, జిల్లా బీజేపి అధ్యక్షులు జగదీశ్వర నాయుడు, మాజీ ఎమ్మెల్యే వేంకటేశ్వర చౌదరి కలసి శుక్రవారం చిత్తూరు జిల్లాలోని మామిడి రైతుల సమస్యలను తెలియజేయడం జరిగింది. అలాగే తోతాపురి మామిడిని కనీస మద్దతు ధరల జాబితాలో చేర్చి టన్నుకు రూ.25000లు మద్దతు ధర ఇవ్వాలని కోరినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా పల్ప్ ఫ్యాక్టరిల సిండికెట్‌గా చేరి రైతులను దోచుకోవడం గురించి వారికి చెప్పడం జరిగిందని దీన్ని అడ్డుకోవడానికీ జాతీయ మామిడి బోర్డును ఆంధ్రప్రదేశ్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర మంత్రి సానుకులంగా స్పందించినట్లు పేర్కొన్నారు. పల్ప్ రకం మామిడికి రూ.10లు ఇవ్వడం రైతులను దోచుకోవడమేనని వ్యాఖ్యానించారు. దీనిపై ప్రధానమంత్రితో చర్చించి మామిడి రైతులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

బృందావనాల ద్వారా సంపద సృష్టి

ప్రజాశక్తి- సోమల: పంచాయతీల ఆధ్వర్యంలో బృందావనాల ద్వారా చెత్త నుండి సంపదను సష్టించి తద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూర్చుకోవాలని సదుం, చౌడేపల్లి ఈవోఆర్డీలు వరప్రసాద్ రెడ్డి , కృష్ణవేణి కోరారు. సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులలో భాగంగా శుక్రవారం సోమల మండలం నంజంపేట ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ వద్ద రెండవ రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీల పరిధిలోని గ్రామాల ద్వారా సేకరించే తడి, పొడి చెత్తను వేరుచేసి వాటిని బృందావనాలకు తరలించి అక్కడ ఎరువుగా మార్చి వానపాములను పెంచి తద్వారా వాటిని రైతులకు తక్కువ ధరకు అమ్మి పంచాయతీలు ఆదాయం సమకూర్చుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సోమల ఈఓఆర్డి లక్ష్మీదేవి, మండలంలోని అన్ని పంచాయతీల సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

'పాఠశాల ఎన్నికలు జరిపితేనే బడికి'

29 మంది విద్యార్థులకు గాను 18 మంది గైర్హాజరు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి

గురువారం జిల్లా వ్యాప్తంగా జరిగిన పాఠశాల కమిటీ ఎన్నికల్లో బైరెడ్డిపల్లి మండలం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కీలతోరిడీ గ్రామంలో ఘర్షణ జరిగింది. వైసిపి, టిడిపి వర్గాల మధ్య విబేధాలు రావడంతో ఎన్నికలు వాయిదా చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి తెలిపారు. కాగా ఎన్నికలు జరిగి తరువాతే తమ పిల్లలను బడి పంపుతామని కొందరు తల్లిదండ్రులు 18 మంది విద్యార్థులకు స్కూల్‌కి పంపలేదు.. ఇదేమీ ఉపాధ్యాయులు ప్రశ్నించగా ఎన్నికల జరిగిన తరువాతే పంపుతామని అంటున్నారు. మిగిలిన 11 మంది విద్యార్థులు స్కూల్‌కు రావడంతో ఉపాధ్యాయులు విషయాన్ని పై అధికారులకు తెలియజేశారు. ఈ సమస్యపై కలెక్టర్ స్పందించి తమ గ్రామంలో ప్రశాంతం పాఠశాల కమిటీ ఎన్నికలు జరిపించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మోటార్ వాహన చట్టంపై అవగాహన కల్పించాలి : జెసి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

మోటార్ వాహన చట్టంలోని సెక్షన్- 200ను సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై ప్రజలకు అవగాహన అవసరమని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం జెసి క్యాంప్ ఆఫీస్‌లో మోటార్ వాహన చట్టంలోని సెక్షన్ 200ను సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు సంబంధించిన అంశాలపై కూలంకుషంగా డిస్టిక్ కన్స్యూమర్ ఇన్ఫర్మేషన్ సెంటర్ వారు తయారుచేసిన పోస్టర్లను నేషనల్ కన్స్యూమర్ కమిటీ వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ చదలవాడ హరిబాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా జెసి మాట్లాడుతూ మోటారు వాహన చట్టంలోని సెక్షన్ 200లను సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, జూన్ 1 నుంచి నూతన నిబంధనలు అమల్లోకి వచ్చాయని, గతచట్టం కంటే నూతన చట్టంలోని నిబంధనలు కఠినంగా ఉన్నాయని గతంలో జరిమానాలతో సరిపెట్టేవారని, ఇప్పుడు అదనంగా జైలుశిక్ష కూడా విధించేలా చట్టంలో మార్పులు చేశారని వీటిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. నూతన చట్టం ప్రకారం మైనర్ వాహనం నడిపితే తల్లి దండ్రులు లేదా సంరక్షకులకు మూడేళ్ల జైలు శిక్ష, రూ.25వేలు జరిమానా విధిస్తారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా హారన్‌లను తయారుచేసిన కంపెనీలు, విక్రయించిన డీలర్లకు రూ.లక్ష వరకు జరిమానా, ఇన్సూరెన్స్ లేని వాహనాలు పట్టుబడితే మొదటి తప్పిదానికి మూడు నెలలు జైలు శిక్ష రూ. 2000జరిమానా, రెండోసారి పట్టుబడితే జైలు శిక్షతో పాటు రూ.4 వేలు జరిమానా అనవసరంగా హారన్ మోగిస్తే మొదటిసారి తప్పిదానికి రూ.1000, రెండవసారి అదే తప్పిదం చేసి రూ.2000 చెల్లించుకోకతప్పదని తెలిపారు. వేగంగా వాహనం నడిపితే రూ.1000జరిమానా ఉంటుందని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడిపితే రూ.10,000 జరిమానా వాహనం తనిఖీ చేయడానికి నిరాకరిస్తే రూ.750లు జరిమానా విధిస్తారని తెలిపారు.అ లాగే మద్యం తాగి వాహనం నడిపితే మొదటి తప్పుగా రూ.10వేలు జరిమానాలతో పాటు ఆరు నెలలు జైలుశిక్ష విధిస్తారని, రెండవసారి పట్టుబడితే రూ.15వేలు జరిమానా, 3 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తారని, అంబులెన్సుకు దారి ఇవ్వకపోతే రూ.10వేలు జరిమానా చెల్లించాలని, లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.5000 జరిమానా అన్నారు. ఈ విషయాలపై అవగాహన ప్రజలకు అవసరమన్నారు.

గ్రామంలోని సమస్యలు పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- తవణంపల్లి: పైమాగం గ్రామం సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ తెలిపారు. శుక్రవారం పైమాగం గ్రామానికి చేరుకున్న ఆయనకు మండల నాయకులు, గ్రామస్తులు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అనంతరం పైమాగం గ్రామస్తులు, స్థానిక నాయకులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గత కొద్ది ఏళ్ళుగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. ఇందులో ప్రధానంగా తాగునీటి ట్యాంక్, నూతన ఇళ్ళ మంజూరు, శ్మశానంకు దారి, నూతన కమ్యూనిటీ హాల్ ఏర్పాటు వంటి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకి విన్నతి పత్రం అందించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. క్లస్టర్ ఇంచార్జి మోహన్ నాయుడు, మండల అధ్యక్షుడు దిలీప్ కుమార్, సునీల్ పాల్గొన్నారు. అనంతరం వెంగలంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కాళీమాత అమ్మవారి ఆలయ మహా కుంభాభిషేక మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

వీఆర్‌ఏ సమస్యలు పరిష్కరించండి: డిఆర్‌ఓకు వినతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని డిఆర్‌ఓకు సిఐటియు, వీఆర్‌ఏ సంఘం నాయకులు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా నాయకులు వై.లక్ష్మణ్, వినాయక, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సురేంద్ర వై.లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లాలో వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని, నైట్ డ్యూటీలను రద్దు చేయాలని, రాజకీయ వేధింపులను ఆపాలని, కనీస వేతనాలు ఇవ్వాలని, వీఆర్‌ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని, పేస్కేల్ వర్తింపచేయాలని, వాచ్మెన్ పోస్టులు అటెండర్ పోస్టుల్లో వీఆర్‌ఏలను నియమించాలని, రెవెన్యూ శాఖకు కీలకమైన వీఆర్‌ఏలు వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దష్టితో చూడాలని విజ్ఞప్తి చేశారు. డిఆర్‌ఓ స్పందిస్తూ సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తామని తెలిపారు.

పఠనా సామర్థ్యాన్ని పెంపొందించాలి

మండల విద్యాశాఖ అధికారి శివ రత్నమ్మ

ప్రజాశక్తి- సోమల: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో పఠనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు మరింతగా కృషి చేయాలని సోమల మండల విద్యాశాఖ అధికారిని శివ రత్నమ్మ కోరారు. శుక్రవారం నెల్లిమంద పంచాయతీ తురకపల్లి ప్రాథమిక పాఠశాలను, ఇరికిపెంట పంచాయతీ ఎర్రనాగులవారిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనాన్ని మరింత రుచికరంగా వండి వడ్డించాలని వంటలమ్మలకు ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు ఉష, సిఆర్పి సురేంద్ర, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గర్భిణులకు పోషకాహారం పంపిణీ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని మహతి ఫౌండేషన్ వారు గర్భిణులకు ఉచిత పోషక ఆహారం పంపిణీ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స నిమిత్తం వచ్చిన గర్భిణులకు ప్రధానమంత్రి సురక్ష మాతృఅభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహరంను అందించారు. డాక్టర్ విజయచంద్ర ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు నిర్వహించి, సూచనలు సలహాలు అందించారు. మహతి ఫౌండేషన్ చైర్మన్ నాగరాజు, సహాయక మేనేజర్ శ్రీనివాసులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వసతులు కల్పించాలి

ఏకలవ్య గురుకుల పాఠశాల అధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ ఏకలవ్య గురుకుల పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించాలని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుచ్చినాయుడు కండ్రిగ ఏకలవ్య గురుకుల పాఠశాల వసతులను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే భోజనాన్ని వంటశాలను, పరిశీలించి నాణ్యత ప్రమాణాలపై ఆరా తీశారు. పాఠశాలలో వంట చేసే వారిని పిల్లలకు భోజనం ఎలా పెడుతున్నారని ఎంత మోతాదులో పెడుతున్నారని విచారణ చేశారు. వంట గదిలో వంట పరికరాలు కొన్ని నాసిరకంగా ఉండటం, వాటిని సరి చేయాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. పాఠశాల కుకింగ్ వార్డెన్‌ను పిలిపించి వారిపై మండిపడ్డారు. ఇక్కడ అనేక సంఘటనలు జరుగుతున్నాయని తనకు తెలిపారన్నారు. ఇకపై అలాంటి సంఘటనలు తన దృష్టికి వస్తే పాఠశాల సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. పిల్లలు తినే ఆహారంలో నాణ్యత లేదని, పిల్లలు భోజనం సరిగా లేదని చెప్పడంతో ఆవేశంతో కలెక్టర్ పాఠశాల సిబ్బందిపై మండిపడ్డారు. ఒక నెల రోజులు సిబ్బందికి సమయం ఇస్తున్నానని పరిస్థితులను సక్కబెట్టకుంటే అందరిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నెల రోజుల లోపల ప్రస్తుత తహశీల్దారు ఐ సుబ్రహ్మణ్యం అందుబాటులో వుంటూ మీరు చేసే ప్రతి కార్యక్రమం ఆయన గమనిస్తారని తెలిపారు. పాఠశాల మరుగుదొడ్లను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని అక్కడే ఉన్న అధికారులు, టీచర్లకు సూచించారు. పాఠశాల విద్యార్థులతో విడివిడిగా మాట్లాడి వసతులు, చదువు, ఆహార సమస్యలపై వివరాలు సేకరించారు. పేద ఎస్టీ విద్యార్థులకు మెరుగైన కార్పొరేట్ తరహా వసతులు కల్పించి మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఏకలవ్య పాఠశాల లక్ష్యాన్ని చేరుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి, నిధులు సమీకరణ బాధ్యతను తీసుకుంటానని తెలిపారు. నెల రోజుల తర్వాత ఇదే పాఠశాలను తనిఖీ చేస్తానని అప్పుడు పరిస్థితి మారకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బుచ్చినాయుడు కండ్రి మండల టిడిపి అధ్యక్షుడు సుధాకర్ నాయుడు, తహశీల్దార్, ఐ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ తహశీల్దారు చంద్రబాబు నాయుడు, ఎంపీడీఓ త్రివిక్రమరావు, ఎం ఈఓ ముని సుబ్రహ్మణ్యం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి దివాకర్, అంగన్‌వాడీ సూపరువైజర్ శిల్ప, మండల అధికారులు , ప్రజా ప్రతినిధులు, టిడిపి బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ వెంకటేశ్వర్

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బేబిరాణి

విద్య, ఆరోగ్యం అందరికీ అవసరం: జడ్జి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మనిషికి రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో విద్య, ఆరోగ్యం ప్రధానమైనవనీ, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి అన్నారు. స్థానిక లంకమిట్ట కాలనీలో శుక్రవారం శ్రీకాళహస్తి కోర్టు ఆధ్వర్యంలో ఉచితవైద్య శిబిరాన్ని ప్రారంభించారు. న్యాయమూర్తి బేబీ రాణి గిరిజనులకు ఆరోగ్యం, హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. మున్సిపల్ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడివోను కలిసిన జిల్లా జేఏసీ ఎస్‌సి, ఎస్‌టి కన్వీనర్ ఏకాంబరం

పెన్నగడ్డం పంచాయతీని అభివృద్ధి చేయండి

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: పెన్నగడ్డం పంచాయతీ అభివృద్ధిలో భాగంగా ఉపాధి హామీ ద్వారా డ్రైనేజీలు, శ్మశానవాటికలు, కర్మక్రియల భవనాలు ఏర్పాటు చేయాలని ఏర్పేడు మండల ఎంపీడీవో ఏ గిడ్డయ్యను ఏర్పేడు జెడ్పీటీసీ తిరుమలయ్యను జిల్లా జేఏసీ ఎస్సీ అండ్ ఎస్టీ కన్వీనర్ జి. ఏకాంబరం ఎన్‌ఆర్ఐ డి. రమేష్ రెడ్డి, ఎస్ లోకేష్ కోరారు. ఎంపిడివోను శుక్రవారం వారు మర్యాదపూర్వకంగా కలిశారు. సానుకూలంగా స్పందించిన ఎంపిడివో నిధులు కేటాయించి వెంటనే అన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఘనంగా మహేష్ బాబు జన్మదినం

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో సినీ నటుడు మహేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కేకులు కట్ చేసి అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా కోట ఎంపీటీసీ షంషుద్దీన్ పాల్గొన్నారు.అనంతరం 100 మంది గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షంషుద్దీన్ మాట్లాడుతూ మీజూరు.చంద్రశేఖర్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటాడని అందులో భాగంగా తమ అభిమాన నటుడు మహేష్ బాబు జన్మదిన సందర్భంగా గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో అభిమానులు మీజూరు చంద్ర, శేఖర్, నీలి గోపి, ఎస్.కె నాయబ్ భాష, బషీర్, సాయి, సునీల్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ప్రజాశక్తి -రేణిగుంట: ప్రస్తుత యువత తమ అమూల్యమైన సమయాన్ని వృథా చేయకుండా క్రీడల్లో రాణించాలని టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా తెలిపారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం స్టార్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో క్రికెట్ శిక్షణను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమని వారిని సరిగ్గా ప్రోత్సాహిస్తే ఉన్నత స్థానానికి ఎదుగుతారని తెలిపారు. క్రీడల వల్ల యువత తప్పుదోవ వైపు వెళ్లకుండా ఉంటారని పేర్కొన్నారు. మన యువతలో అసాధ్యాన్ని సుసాధ్యం చేసే సత్తా ఉందని ప్రపంచానికే మన యువత ఆదర్శమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఇందిరా దేవి, అకాడమీ నిర్వాహకులు సురేష్ పాల్గొన్నారు.

తిరుమలలో ఘనంగా గరుడ పంచమి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: గరుడపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం తిరుమలలో శ్రీమలయప్ప స్వామి తమ ఇష్టవాహనమైన గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులకు కనువిందు చేశారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనసేవ నిర్వహించారు. ప్రతి ఏడాదీ గరుడ పంచమిని శుక్ల పక్షం ఐదవ రోజు ఘనంగా నిర్వహిస్తారు. గరుడ వాహనసేవలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, సివి అండ్ ఎస్ ఓ శ్రీధర్, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.



గరుడ పంచమి వేడుకల్లో పాల్గొన్న అదనపు ఈవో, ఇతర అధికారులు

క్రమబద్ధీకరణ చేయాలి

ఎమ్మెల్యేకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒప్పంద అధ్యాపకుల వినతి

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరణ చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకి కాంట్రాక్ట్ లెక్చరర్స్ శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా 2000వ సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా కాంట్రాక్ట్ అధ్యాపకులను ఇంటర్మీడియట్ వ్యవస్థలో నియమించారని, 2019 ప్రారంభంలో తమకు 12 నెలల వేతనం, బేసిక్ పే కూడా అమలు చేసి ప్రయోజనాన్ని చేకూర్చారన్నారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించి అసెంబ్లీలో చట్టం (జీవో నెంబరు 114 చేసినా న్యాయం చేయలేక పోయిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వస్తే మాకు మంచి జరుగుతుందని ఆశించి మద్దతు తెలిపామని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా మీరు బాధ్యతలు చేపట్టడంతో తమకు సంతోషం కలిగిందని, తమకు న్యాయం చేకూరుస్తారనే నమ్మకం కలిగిందని పేర్కొన్నారు. ఈ వ్యవస్థలో పనిచేస్తున్న 3,618 మంది ఒప్పంద అధ్యాపకులను అందరినీ రెగ్యులర్ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి , విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న ఒప్పంద అధ్యాపకులు

తిరుపతి ఈస్ట్ డిఎస్‌పిగా వెంకటనారాయణ

బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకటనారాయణ

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: తిరుపతి ఈస్ట్ డీఎస్పీగా వెంకట నారాయణ శుక్రవారం ఉదయం బాధ్యత చేపట్టారు. గతంలో ఆయన ఈస్ట్ ఎస్ఐగా, పాకాల సీఐగా, తిరుపతి ట్రాఫిక్ డిఎస్పీగా సేవలం దించారు.

పుత్తూరు డిఎస్‌పీ బాధ్యతల స్వీకరణ

పుత్తూరు టౌన్ : పుత్తూరు సబ్ డివిజన్ నూతన డీ ఎస్పీ గా జి రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీక రిం చారు. గతంలో పుత్తూరు డిఎస్పీగా పని చేస్తున్న శ్రీనివాస రావును. తిరుపతి క్రైమ్ డిఎస్పీగా ప్రభుత్వం బదిలీ చేశారు. తిరుపతి ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ డీ ఎస్పీ గా పనిచేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పుత్తూరు డివిజన్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కాకుండా అరికట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. అందుకు ప్రజలందరూ తమ శాఖకు సహకరించాలని తెలిపారు.

పురాతన శాసనం వెలికితీత

ప్రజాశక్తి -కోట : కోట మండలం చిట్టేడు గ్రామంలో చిట్టేటమ్మ ఆలయానికి సంబంధించిన మట్టిలో కూరుకు పోయి, నిర్లక్ష్యానికి గురైన క్రీస్తుశకం 15వ శతాబ్దం నాటి శాసనం నేడు వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు గూడూరు ఎస్.కె.ఆర్. కళాశాల చరిత్ర అధ్యాపకులు, స్థపతి డాక్టర్ గోవిందు సురేంద్ర, ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో సీనియర్ ఫెలో గా పని చేస్తున్న డాక్టర్ మమత మరియు ఎస్.కె .ఆర్ కళాశాల చరిత్ర విద్యార్థులతో కలసి ఈ శాసనాన్ని పరిశీలించారు. ఇది 15వ శతాబ్దానికి చెందిందిగా, చిట్టేడు గ్రామ పాలెగార్ల వంశానికి చెందిన లింగమ నాయుడు కుమారుడు కృష్ణప్ప నాయుడు పెద్ద సోదరి లక్ష్మమ్మ వేయించిన శాసనంగా గుర్తించారు. సుమారు క్రీస్తుశకం 1611 వ సంవత్సరంలో వేయించిన ఈ శాసనంలో చిట్టేడు గ్రామ వివరాలు, చిట్టెటమ్మ ఆలయ నిర్మాణం,కోనేరు మండపానికి సంబంధించిన విషయాలు ఉన్నాయని,ఈ శాసనంలోని విషయాలను వివరిస్తూ ఆలయాన్ని, కోనేరు మండపాన్ని, ఈ శాసనాన్ని సంరక్షణ చేసిన వారికి శుభం చేకూరుతుందని, వీటికి హాని తలపెట్టిన వారికి వినాశనం కలుగుతుందని శాసనంలో పేర్కొన్నట్లు శాసన వివరాలను డాక్టర్ గోవిందు సురేంద్ర వివరించారు. అలాగే ఈ శాసనం సంస్కృత భాషలో ప్రాచీన తెలుగు లిపిలో మొత్తం 16 పంక్తులతో,శంఖు చక్ర, సూర్య చంద్ర నామములు గల గుర్తులతో కలదని, డా.మమత తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్.కె.ఆర్. కళాశాల చరిత్ర విద్యార్ధులు,చరిత్ర విభాగ సహాయకుడైన ఎ.గోపాల్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

పురాతన శాసనాలను పరిశీలిస్తున్న చరిత్ర అధ్యాపకులు



తహశీల్దారుల బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దారు చంద్రశేఖర్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు తహశీల్దారుగా ఎస్ చంద్రశేఖర్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి కలెక్టర్ కార్యాలయంలోని ఎలక్షన్ విభాగంలో ఆయన పనిచేశారు. ఈయన సాధారణ బదిలీల్లో భాగం గా గూడూరుకి వచ్చారు. గతంలో సైదాపురం, చిట్టమూరు మండలా ల్లో తహశీల్దారుగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా మన్నా రు. అనంతరం కా ర్యా ల యం సిబ్బంది ఘన స్వా గ తం పలికారు.

పుత్తూరు తహశీల్దారును సన్మానిస్తున్న ఉద్యోగులు

పుత్తూరు టౌన్ : మండల నూతన తహ శీల్దారుగా జిసి వెంకటేశ్వర్లు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరిం చారు. గతంలో పని చేస్తున్న శ్రీనివాస్ గౌడ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు కృష్ణ జిల్లాకి బదిలీ అయ్యారు. ఎన్నికల ముందు బదిలీ అయి రామచంద్రాపురం మండలంలో తహశీల్దారుగా పనిచేసి ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు బదిలీపై పుత్తూరు తహశీల్దారుగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పుత్తూరు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గురుస్వామి, వీఆర్వోలు కలసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఇసుక , గంజాయి అక్రమ రవాణాలను అరికట్టేందుకు కృషి చేస్తానని తెలిపారు.

కేక్ కట్ చేస్తున్న వైసిపి సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి

ఘనంగా ఎల్లసిరి జన్మదినం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు రెండో పట్టణ పరిధిలోని గాంధీనగర్‌లో ఏర్పాటైన గురుకుల పాఠశాలలో సీనియ ర్ రోటేరి యన్ వైసిపి సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు రోటరీ క్లబ్ గూడూరు వెస్ట్ ఆధ్వర్యంలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. పిల్లల మధ్య గోపాల్ రెడ్డి కేక్ కట్ చేశారు. క్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ మొక్కలు నాటి, క్రీడా కోర్టులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన పిల్లల్లో ఇమ్యూనిటీ బాగా ఉంటుందని రాణించేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటా యన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. పిల్లల మధ్య జన్మదిన వేడుకలు నిర్వహించడం, వారు ఆశీర్వదించడం సంతోషంగా వుందన్నారు. భవిష్యత్తులోనూ సామాన్యుడిగా జీవించాలన్నదే తన కోరిక అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యకుడు నాశిన నాగులు, కార్యదర్శి గిరిబాబు, క్లబ్ ప్రతినిధులు ధనుంజయ రెడ్డి, రవీంద్రా రెడ్డి, సనత్ రెడ్డి,పేగు బాబు, కోట క్రిష్ణ, శివశంకర్, తాళ్లూరు శ్రీనివాసులు, కృష్ణం రాజు, బలరామిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయు డు కరిముల్లా, ఎంఈవో కాంచన పాల్గొన్నారు.

డిగ్రీ సంవత్సరపు పరీక్షలు నిర్వహించండి

విద్యార్థి సంఘ నేతల వినతి

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎంతో కాలంగా డిగ్రీలు సంవత్సరపు విధానం పరీక్షల్లో వివిధ సబ్జెక్టు లు ఫెయిల్ అయిన విద్యార్థులకు సంవత్సరపు డిగ్రీ పరీక్షలు నిర్వహించి, డిగ్రీ పట్టా లేక ఎంతమంది ఉద్యోగాలకు వెళ్లలేకపోతున్నారని అటువంటి వారికి డిగ్రీలు పూర్తి చేసే అవకాశం కల్పించాలని విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేశారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ ఇయర్ వైస్ అండ్ సెమిస్టర్ వైస్ బ్యాక్లాగ్ సబ్జెక్టు ఉన్నవాళ్లు కి స్పెషల్ ఎగ్జామ్స్ కేటగిరి కింద ఎగ్జామ్స్ నిర్వహించాలని ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావుకి ఎఐఎస్‌యువి యూనివర్సిటీ విద్యార్థి సంఘ నాయకులు గండికోట సుబ్రహ్మణ్యం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున, చంద్రగిరి నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు ఎస్. నాగేంద్రబాబు శుక్రవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీనిపై సానుకూలంగా స్పందించిన ఉపకులపతి సోమవారం నోటిఫికేషన్ విడుదల చేస్తానని తెలిపారన్నారు.

అనాథ ఆశ్రమానికి మౌలిక వసతులు: ఎమ్మెల్యే

మాట్లాడుతున్న సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజాశక్తి - సత్యవేడు: సత్యవేడు మండలం మదనం బేడులోని అనాథ ఆశ్రమానికి మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. శుక్రవా రం మధ్యాహ్నం మదనంబేడు లోని అనాథ ఆశ్రమానికి ఎమ్మెల్యే చేరుకొని ఆశ్రయం పొందుతున్న వారితో ముచ్చటించి వారి బాగోగులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆశ్రయం పొందుతున్న వారు తమ ఆశ్రమానికి సిమెంటు రోడ్డు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. తమను దాతల సహకారంతో ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలని వారు ఎమ్మెల్యేకు మొర పెట్టుకు న్నారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే పంచాయ తీరాజ్, విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి ఆశ్రమానికి సీసీ రోడ్డుకు ప్రతిపాదన సిద్ధం చేయాలని, కొత్తగా విద్యుత్ ఫోల్ లు ఏర్పాటు చేసి వీధి దీపాలు వేయించాలని సూచించారు. శ్రీసిటీ కంపెనీల ద్వారా ఆశ్రమానికి విరాళాలు అందేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

- నారాయణ కళాశాల డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఉన్నత స్థాయికి ఎదగడానికి ఇంజనీరింగ్ విద్యార్థి దశ ఎంతో ముఖ్యమని నేడు ఉన్న పోటీ ప్రపంచంలో విద్యతోపాటు స్కిల్ డెవలప్మెంట్ ఎంతో ముఖ్యమని నారాయణ కళాశాల డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ అన్నారు. గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా బీటెక్‌లో చేరిన విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులతో యాజమాన్యం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ మాట్లాడుతూ నేడు ఉన్న పోటీ ప్రపంచంలో ఎంతో కష్టపడి చదువుకుంటేనే ఉన్నత స్థాయికి వెళతారని విద్యతోపాటు స్కిల్స్ డెవలప్‌మెంట్ క్రమశిక్షణ ఎంతో అవసరం అని అన్నారు నారాయణ ఇంజనీరింగ్ కళాశాలపై నమ్మకంతో మా కాలేజీని ఎంపిక చేసుకున్నందుకు అభినందనలు తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ రవి ప్రసాద్ మాట్లాడుతూ నారాయణ కళాశాల విలువలతో కూడిన విద్యను అందిస్తుందని విద్యార్థులు కూడా ఎంతో క్రమశిక్షణతో నాలుగు సంవత్సరాలు విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థాయికి వెళతారని సూచించారు. ఈ సమావేశంలో దశరథ రామయ్య ,నీరజ ,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు .

సంపాదన సద్వినియోగం చేసుకోవడమే గొప్పతనం ..

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గొప్పతనం సంపాదించడంలో కాదు.. దాన్ని సద్వినియోగం చేసుకోవడం లో ఉంటుందని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. మహిళలకు ప్రత్యేకంగా కళాశాల ఉండాలని 1980 సంవత్సరం లోనే ప్రముఖ వ్యాపారవేత్త ఆల్లారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి ,డాక్టర్ సిఆర్ రెడ్డి ఎంతో కృషి చేసి గూడూరు పట్టణంలో డి.అర్.డబ్ల్యూ మహిళా కళాశాలను స్థాపించి ఎంతో ఉన్నత స్థాయికి కళాశాలను తీసుకురావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని డి ఆర్ డబ్ల్యు కళాశాలలో ఏర్పాటుచేసిన ఆల్లారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి ,డాక్టర్ సిఆర్ రెడ్డి విగ్రహాలను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు ,గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ,ప్రముఖ వైద్యుల సీఎం కే రెడ్డి ,పట్టణ ప్రముఖులు కాలేజీ యాజ మాన్యం ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ సి ఆర్ రెడ్డి జీవిత చరిత్ర గ్రంథాన్ని మాజీ ఉపరాష్ట్రపతి విడుదల చేశారు. పలువురు పట్టణ ప్రముఖులతో మాజీ ఉపరాష్ట్రపతి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు నుండి చెన్నైకి వెళ్లి ప్రముఖ వ్యాపారవేత్తగా స్థిరపడిన శ్యామ్ సుందర్ రెడ్డి ప్రజా డాక్టర్ డాక్టర్ సి.ఆర్.రెడ్డి మహిళలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆలోచనతో 1980 లో మహిళల కోసం ప్రత్యేక కళాశాలను ఎంతో కష్టపడి ఏర్పాటు చేశారన్నారు. నేడు ఈ కళాశాల రాష్ట్ర స్థాయిలో ఎంతో గుర్తింపు పొంది వేలాదిమంది

మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

జీవితాలకు ఉన్నత బాట చూపించిందని పేర్కొన్నారు. వీరి విగ్రహాలు ఇక్కడ ఏర్పాటు చేయడం వల్ల ఈతరం రాబోయే తరాల వారికి స్ఫూర్తిని ఇస్తుందని అన్నారు. మహిళలు చదువుకోవడం వల్ల కుటుంబం ఎంత అభివృద్ధి చెందుతుందని డాక్టర్ సిఆర్ రెడ్డి లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని వారికి తోచిన సహాయ కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు. అనంతరం గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ సి ఆర్ రెడ్డి గూడూరుకు ఒక బ్రాండ్ అని ఆ మహానుభావుడు మహిళలకు డిఅర్‌డబ్ల్యూ కళాశా లను స్థాపించి గూడూరు కు ఎంతో గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సీఎం కే రెడ్డి , మెహర్ మని, డాక్టర్ జనార్ధన్ రెడ్డి,డాక్టర్ రోహిణి , వ ా న ం వ ం ం త ర ా వు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-నాయుడుపేట: మహేష్ బాబు 49వ జన్మదిన వేడుకలు నాయుడుపేట పట్టణంలోని మహేష్ బాబు సేవాసమితి నాయకులు నక్కిన బోయిన శ్రీనివాస్ జెమిని నేతృత్వంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని మేరీ వృద్ధాశ్రమంలో వృద్ధుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి,అన్నదానం నిర్వహించారు. ఆశ్రమంలోని అక్కడ ఉన్న వృద్ధులకు పండ్లు, శీతల పానీయాలు బిస్కెట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ జెమిని మాట్లాడుతూ సినీ హీరో ఘట్టమనేని. మహేష్ బాబు సినిమాలతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషం అన్నారు. మహేష్ బాబు చేసే పలుసేవ కార్యక్రమాలు అనేకమంది పేద

ప్రజలు లబ్ధ పొందుతున్నారని ఆయన తెలిపారు. ఆయన ఇప్పటికే ఎన్నో గ్రామాలను దత్తత తీసుకొని డెవలప్ చేస్తూ ఒక ఆంధ్ర హాస్పిటల్ తో కలిసి గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు చేసేందుకు అన్ని విధాలుగా సహాయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేరీ వృద్ధాశ్రమం ఛైర్మన్ సునీత బిన్నీ, పునబాక శ్రావణ్,తాడి.గణేష్,ఆధారం వెంకటేశ్వర్లు, పునబాక కళ్యాణ్, మంగళ పూరి వేణు పాల్గొన్నారు.

నూతన రేషన్‌షాపును ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

రేషన్ షాపుల ద్వారానే బియ్యం పంపిణీ: టిడిపి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : అర్హులందరికీ రేషన్ షాపుల ద్వారానే బియ్యం, నిత్యావసరకులు అందిస్తామని మాజీ మున్సిపల్ ఛైర్మన్ యుగంధర్, విక్కీ రాయల్ తెలిపారు. స్థానిక 24వ వార్డులో నూతన రేషన్ షాప్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపీ ప్రభుత్వంలో మొబైల్ పంపిణీ ద్వారా నష్టపోయామన్నారు. భవిష్యత్‌లో బియ్యంతో పాటు నూనె, కందిపప్పు, గోధుమ పిండి, రాగులు, తదితర నిత్యావసర సరకులు సబ్సిడీ ధరలతో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు జీవరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, రజని, మురళి, నాగరాజు, బాలాజీ, సుబ్రహ్మణ్యం, పద్మనాభం, భరత్, చిరంజీవి పాల్గొ న్నారు.

వైభవంగా మూలస్థాన ఎల్లమ్మ ఆలయ శిఖర కలశ సంప్రోక్షణ

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): స్థానిక మూలస్థాన ఎల్లమ్మ ఆలయ శిఖర కలశ సంప్రోక్షణను శు క్రవారం వైభవం గా నిర్వహించారు. కలశ స్థాపనలో ఎమ్మెల్యే నాని, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మంత్రోచ్ఛారణలతో శిఖర యంత్రప్రతిష్ఠ, పూర్ణాహుతితో హోమం ఘట్టం నిర్వహించారు. కుంభాభిషేకం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే నాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మూలస్థాన ఎల్లమ్మ ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు.

మూలస్థాన ఎల్లమ్మ ఆలయ శిఖర కలశ సంప్రోక్షణ లో పాల్గొన్న ఎమ్మెల్యే నాని దంపతులు

'టిటిడి బోర్డులో జ్యోతిర్మయికి స్థానం కల్పించాలి'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఆధ్యాత్మిక చింతనతో గోవింద నామ స్మరణే పరమావధిగా నమ్ముకున్న కొండవీటి జ్యోతిర్మయికి టిటిడి ట్రస్ట్ బోర్డులో స్థానం కల్పించాలని అన్నమయ్య జిల్లా తాళ్ళపాక గ్రామానికి చెందిన శివలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో తాళ్లపాక గ్రామస్థులతో కలిసి శివలక్ష్మి మాట్లాడుతూ పవిత్రమైన తిరుమలలో ఆధ్యాత్మిక చింతన కలిగిన వారు ట్రస్ట్ బోర్డులో సభ్యులుగా ఉంటే మరింతగా భక్తి భావాలు పెరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అన్నమయ్య వారసురాలిగా ఖ్యాతి గడిస్తున్న కొండవీటి జ్యోతిర్మయి సేవలను గుర్తించి టిటిడి ట్రస్ట్ బోర్డులో స్థానం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో వనజ కుమారి, లక్ష్మినరసింహా, సౌజన్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం

శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి
నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

సి. అమరనాథ్
హౌసింగ్ ఏ.ఇ, ఏర్పేడు మండలం.

బాలకృష్ణారెడి
వర్క్ ఇన్‌స్పెక్టర్, హౌసింగ్, ఏర్పేడు మండలం

పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతిటౌన్

నగరంలో పెండింగ్‌లో ఉన్న ఆస్థి, నీటి పన్నులు వసూలు చేసి నగరపాలక సంస్థ అభివద్ధికి కషి చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళు ,, తదితర అంశాలపై కచ్చపి ఆడిటోరియంలో అడ్మిన్ సెక్రటరీలు, ఆమెనిటి సెక్రటరీ లు, శానిటరీ సెక్రటరీలు, వెల్ఫేర్ సెక్రటరీలు, ఆయా విభాగాధిపతులతో శుక్రవారం కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో ఇంటి పన్నులు, నీటి చార్జీలు, భూగర్భ మురుగు చార్జీలు, ఖాళీ జాగా పన్ను బకాయిలు ఎక్కువగా ఉన్నాయని, వీటిని సకాలంలో వసూలు చేయాలని అన్నారు. రెవెన్యూ సిబ్బందితో పాటు, అడ్మిన్, అమెనిటి సెక్రటరీలు ఒక బందంగా ఏర్పడి ఖచ్చితంగా పన్నులు వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. మొండి బకాయిలు ఉన్న వారికి రెడ్ నోటీసులు ఇచ్చి వసూలు చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నుండి ఎక్కువ పెండింగ్ ఉన్నాయని చెప్పగా వారితో మాట్లాడి కొంత కొంత ఐనా వసూలు చేయాలన్నారు. పి.ఎం.విశ్వ కర్మ యోజన పథకం లబ్ధిదారుల దరఖాస్తులు, సర్వేను పారదర్శకంగా పరిశీలన చేయాలని అన్నారు. నగరం మొత్తం రోడ్లలో గుంతలు పూడ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా జరిగేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డి.ఈ.లు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, నరేంద్ర, మహేష్, శ్రావణి, రాజు, రెవెన్యూ ఆఫీసర్స్ సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, మేనేజర్ చిట్టిబాబు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.